



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

ఆదివారం 23 నవంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంచిక : 313 | పేజీలు : 8




## ఖర్గే ఓటు ఎవరికో!

- బెంగళూరులో ఏఐసీసీ అధ్యక్షుడి మంతనాలు
- మల్లికార్జున ఖర్గే నివాసానికి క్యూ కట్టిన నేతలు
- ఐదేళ్లూ తానే సీఎం అంటున్న సిద్ధరామయ్య
- ఒప్పందం మేరకు తనను సీఎం చేయాలంటున్న డీకే
- ఏ నిర్ణయం తీసుకుంటే ఏమవుతుందోనని అధిష్ఠానం తర్జనభర్జన

5లో

# 50% మించొద్దు

- పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారుకు మార్గదర్శకాలు విడుదల
- జీవో జారీ చేసిన ప్రభుత్వం
- డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫారసులకు అనుగుణంగానే రిజర్వేషన్లు
- సోమవారం ఉదయం 10 గంటల్లోగా ఖరారు చేసి గెజిట్లు పంపించాలి
- సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఆర్డీవోలు, వార్డుల రిజర్వేషన్లు ఎంపీడీవోలు చేయాలి
- ముందుగా ఎస్టీ తర్వాత ఎస్సీ, ఆ తర్వాత బీసీ రిజర్వేషన్లు చేపట్టాలి




హైదరాబాద్

గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు శనివారం జీవో (ఎంఎస్ నం.46) జారీ చేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాలకు (బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన) బదులు తాజాగా జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని సూచించింది. గతానికి భిన్నంగా.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫారసులకు అనుగుణంగా రిజర్వేషన్లు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల రిజర్వేషన్లు మొత్తం 50 శాతానికి మించకుండా, రొటేషన్ పద్ధతిలో అమలు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎలక్షన్ అథారిటీలకు స్పష్టం చేసింది. సర్పంచ్‌ల రిజర్వేషన్లు.. ఎస్టీలకు సంబంధించి 2011 జనాభా లెక్కలు, ఎస్సీలకు సంబంధించి 2011 జనాభా లెక్కలు, బీసీలకు సంబంధించి 2024 కులగణన (ఎస్ఈఈఈపీసీ)-2024 సర్వే ప్రకారం చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. ప్రతి కేటగిరీలో ఆయా పదవులను ఆ మేరకే రిజర్వ్ చేయాలి. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళలకు రిజర్వ్ చేసే పోస్టులకు సాధ్యమైనంత మేర రొటేషన్ పద్ధతిని (2019 - మిగతా2లో

# మన కవులు రత్నాలు



- అందెశ్రీ కోహినూర్ వజ్రం అని చెప్పొచ్చు: సీఎం రేవంత్
- వీరు ఎంతోమందిని తెలంగాణ ఉద్యమబాట పట్టించారు
- జనజీవన స్థితిని ఆవిష్కరించే కవులు, కళాకారులు రాష్ట్రంలో మాత్రమే ఉన్నారు
- కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వారి గొంతు వినిపించకుండా చేశారు
- పెన్నులపై మన్ను కప్పే ప్రయత్నం చేస్తే.. ఆ పెన్నులే గన్నులై మొలిచాయి
- అందెశ్రీ సంతాప సభలో ముఖ్యమంత్రి ప్రసంగం

హైదరాబాద్

సమాజాన్ని చైతన్య పర్చడంలో కవులు, కళాకారుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. గూడ అంజయ్య, గద్దర్, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయరాజ్ లాంటి వాళ్లంతా రాష్ట్రానికి రత్నాల్లాంటివాళ్లన్నారు. అందెశ్రీ కోహినూర్ వజ్రం అని చెప్పొచ్చన్నారు. వీరంతా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతోమందిని ఉద్యమబాట పట్టించి తెలంగాణ జాతిని జాగృతం చేశారని సీఎం కొనియాడారు. అవసరమైతే ఇప్పుడు రాష్ట్రంలోని కవులంతా ప్రజా సమస్యలే ఇతివృత్తంగా - మిగతా2లో

### ఐదుగురు ఎమ్మెల్యేలకు

## డీసీసీ పీఠాలు



- ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ నగరాలకు తొలిసారిగా డీసీసీ అధ్యక్షులు
- పెండింగ్‌లో సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల పదవులు
- 36 మంది డీసీసీ అధ్యక్షులను ప్రకటించిన కాంగ్రెస్

2

3



### జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణానికి

## విదేశీ అతిథులు

- నేపాల్, భూటాన్, శ్రీలంక, మారిషస్, కెన్యా, మలేసియా నుంచి జడ్జీలు
- సీజేఐ ప్రమాణానికి విదేశీ బృందం రావడం ఇదే తొలిసారి
- రేపు రాష్ట్రపతి భవన్‌లో కార్యక్రమం



## సీఎం చేయకపోతే నా దారి నాదే!

- అధిష్ఠానానికి తేల్చి చెప్పిన డీకే శివకుమార్
- బెదిరింపులకు ఎదురొడ్డి పార్టీని అధికారంలోకి తెచ్చాను
- ఇచ్చిన మాట మేరకు అధికార మార్పిడి జరగాల్సిందేనని పట్టు
- 2028 ఎన్నికల్లో సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తామన్న ప్రతిపాదనకూ నో!
- భవిష్యత్తులో ఏం జరుగుతుందో ఎవరికి తెలుసంటూ సందేహం




### అంతర్జాతీయ స్థాయిలో

# వేడుకలు

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు**

- ఫ్యూచర్ సిటీలో సువిశాల ప్రాంగణం.. భారీ వేదిక
- తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంట్‌కు తుది మెరుగులు
- 25వ తేదీ నుంచి విభాగాల వారీగా సమీక్షలు
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సమీక్షలో సీఎం

హైదరాబాద్

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీ ఏరియాలో నిర్వహించే రెండు రోజుల వేడుకల్లో రెండేళ్ల విజయోత్సవాలు ప్రతిబింబించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి సీఎంఓ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఫ్యూచర్ సిటీలో విశాలమైన ప్రాంగణంలో భారీ వేదిక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకునే అంతర్జాతీయ స్థాయి ఉత్సవాన్ని తలపించాలన్నారు. డిసెంబర్ 8వ తేదీ..తొలి రోజున ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాల విజయాన్ని చాటి చెప్పాలన్నారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరగాలని చెప్పారు. 9న రెండో రోజు తెలంగాణ భవిష్యత్ దార్శనికత, భవిష్యత్ ప్రణాళికలను పొందుపరిచిన తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదే ప్రాంగణంలో తెలంగాణలో పారిశ్రామిక విధానం, - మిగతా2లో

# జాతీయ వేదికపై కేజీఆర్ఐటీఎమ్ ఫార్మసీ విభాగం ప్రభంజనం

ఉత్తమ ఉపాధ్యాయుల జాతీయ పోటీలో కేజీఆర్ఐటీఎమ్‌కు ద్విగుణ విజయాలు

**హైదరాబాద్, నవంబర్ 22 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాలకు చెందిన ఫార్మసీ ఉపాధ్యాయులు, విద్యా సంస్థలు పాల్గొన్న జాతీయ ఉత్తమ ఫార్మసీ ఉపాధ్యాయుల పోటీ 2025, ఎమ్ఎన్ఆర్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. బోధనలోని నిజమైన కళను, విద్యా సేవలోని నిబద్ధతను గౌరవించడానికి నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక జాతీయ పోటీలో కేజీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (కేజీఆర్ఐటీఎమ్) విశిష్ట ప్రతిభను ప్రదర్శించింది. ఈ పోటీలో కేజీఆర్ఐటీఎమ్ ఫార్మసీ విభాగానికి చెందిన అధ్యాపకులు తమ అంకితభావం, కృషి, విద్యార్థికేంద్రీకృత దృక్పథంతో ప్రత్యేకంగా రాణించారు. 2వ స్థానం ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం శ్రీమతి ఐ. నీలం 3వ స్థానం ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ విభాగంశ్రీమతి బి. స్రవంతి విద్యా రంగంపై వారికి ఉన్న అవిరళ అభిరుచి, బోధనలోనైపుణ్యపూర్వక దృష్టి, విద్యార్థుల అభ్యాస వికాసాన్ని ముందుంచే విద్యా పద్ధతులు ఈ విజయాలకు కారణమయ్యాయి. జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు కేజీఆర్ఐటీఎమ్ విద్యా ప్రమాణాలు ఎంత పటిష్టంగా ఉన్నాయో మరోసారి రుజువుచేసింది. విద్యార్థులకు స్ఫూర్తి ప్రసాదిస్తున్నాయి. ఈ సందర్భంలో కేజీఆర్ఐటీఎమ్ ఫార్మసీ విభాగం అధ్యాపక వర్గం తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఈ సాధనలో నిర్వహణ వర్గం అందించిన తోడ్పాటు, సిబ్బంది సహకారం, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంది. భవిష్యత్తులోనూ




ఇలాంటి విజయాలను సాధించడంలో ఈ గుర్తింపు సంస్థకు మరింత ప్రేరణనిచ్చే పరిపాలనా బలంఅవుతుందని అభిప్రాయపడింది .కేజీఆర్ఐటీఎమ్ విద్యా తపన, నిబద్ధత, నైపుణ్యానికి ఈ విజయాలు నిలువెత్తు నిదర్శనాలు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులం నిర్మాణం..

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు
కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ
మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట కార్యాచరణ
వైరాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి, 33/11 కెవి సబ్ స్టేషన్ల, రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ వైరా, నవంబర్ -22:** అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టీజీ ఎన్పీడీసీఎల్ ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి వైరాలో సుమారు 20 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణ పనులకు, వైరా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 18 కోట్ల 46 లక్షలతో చేపట్టిన ఏడు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు, 58 కోట్ల 50 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గేమ్ చేంజర్ గా యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం నిలుస్తుందని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీని ధీటుగా ఎదుర్కొనేలా మన విద్యార్థులను తయారు చేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి యంగ్ ఇండియా స్కూల్ కు 20 ఎకరాల ప్రాంగణంలో 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సకల సదుపాయాలతో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఉండేలా, విద్యా బోధన చేసే స్టాఫ్, ఇతర సిబ్బంది క్వార్టర్స్ సైతం అక్కడే నిర్మిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలలో ప్రోత్సాహం అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు.యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి సంబంధించి 30 కోట్ల నిధులను కలెక్టర్ ఖాతాకు ఇప్పటికే విడుదల చేసామని, పనుల వేగం ఆధారంగా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించుకొని బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో అనేక ధరలు పెరిగిన డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను పెంచలేదని, పిల్లలు పోషకాహార లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని, దీనిని గమనించిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచడం జరిగిందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు మంచి ఆహారం పెట్టాలని లక్ష్యంతో నిష్ణాతులైన వైద్యులచే కామన్ డైట్ మెనూ తయారు చేసి పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. గురుకులాలను




జిల్లా ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ చిన్న, చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. ప్రపంచానికి దశ, దిశ నిర్దేశించి స్థాయికి మన విద్యార్థులు ఎదిగేందుకు అవసరమైన ఏర్పాట్లను యంగ్ ఇండియా గురుకులాల్లో కల్పిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, మహిళలు కట్టుకునే విధంగా నాణ్యమైన చీరలు అందిస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం క్రింద వడ్డీ లేని రుణాలు అందించామని, గత టిఆర్ఎస్ హాయంలో వడ్డీ లేని రుణాలు పథకం నిర్వీర్యం చేసిందని తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ రుణాలు మహిళలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 27 వేల కోట్ల వడ్డి లేని రుణాలు అందించామని అన్నారు. పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు తమ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో 52 వేల 19 కుటుంబాలు ఉచిత విద్యుత్ లబ్ది పొందాయని, ప్రజల తరపున 36 కోట్ల రూపాయలు ప్రభుత్వం చేసేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. వైరా లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. వైరా రిజర్వాయర్ కాలువల లైనింగ్ పనులు జరుగుతున్నాయని, ఏ.టి.సి. ను సైతం మంజూరు చేసామని త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గిరిజన రైతుల కోసం ఇందిరా గిరి జల వికాసం క్రింద 5 వేల బోర్లను వేయడం జరిగిందని అన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ పరిధిలో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగినా ఎటువంటి కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని



అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో ఏడు 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు 18 కోట్ల 46 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో కూడా ఎటువంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం భవనం, రోడ్డు అభివృద్ధి పనులు, 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణా లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఇది ఉపయోగ పడుతుందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి రాజీ లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనులు పర్యవేక్షించాలని అన్నారు. గురుకులం నిర్మాణ పనులకు అనుసంధానంగా అవసరమైన త్రాగునీటి, విద్యుత్ సరఫరా, ఇతర ఇన్ ఫ్రా పనులు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రారంభించిందని, 18 సంవత్స రాలు నిండిన ప్రతి మహిళకు చీర అందుతుందని కలెక్టర్ తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. సీతారామ కాలువల నుంచి వైరా ప్రాజెక్టుకు నీరు తరలించేందుకు రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించామని, వైరా ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల మరమ్మత్తు కోసం నిధులు మంజూరు చేశారని, 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం అభివృద్ధిపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి,1456 స్వయం సహాయక సంఘ సభ్యులకు 153 కోట్ల 60 లక్షల బ్యాంకు లింకేజ్ రుణాలు చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్, డిఇఓ చైతన్య జైని, డిఐఇఓ రవిబాబు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, ఏపీఎంలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దందా అదుపు తప్పింది

గోదావరి ఒడ్డున అక్రమార్కుల ఇష్టారాజ్యం
ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం
టీజీఎండీసీ మౌనంతో బినామీ కాంట్రాక్టర్లకు రెక్కలు



**మణుగూరు, నవంబర్ 22, (అక్షర రేఖ):** గోదావరి ఇసుక సంపదపై మాఫియా బలంగా పంజా విసిరింది. నిబంధనలను సక్రమంగా అమలు చేయాల్సిన అధికారులు కనీస స్పందన కూడా చూపకపోవడంతో అక్రమ ఇసుక దందా రోజురోజుకూ పెరుగుతోంది. భారీ యంత్రాలతో నది గర్భాన్ని చింపేస్తూ సహజ సంపదను నిర్దాక్షిణ్యంగా దోచుకుంటున్న దృశ్యాలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. మణుగూరు పరిసర ప్రాంతాలు విజయనగరం, పద్మాపురం, అన్నారం, గుండ్లసింగారం, రాయగూడెం, రాంపులల్లో అక్రమ రవాణాకు అడ్డాగా మారినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. తరలిస్తున్నాయి. పత్రాలు, అనుమతులు లేని ట్రక్కులు నిర్భయంగా చెలరేగిపోతున్నాయి. ఇటీవల అశ్వాపురం పోలీసులు అనుమతి లేని లారీని పట్టుకోవడం, అనంతరం తోక్కుగూడెం సమ్మక్క-సారక్క దేవాలయం వద్ద వె బిల్ లేకుండా డంప్ చేసిన లారీ బయటపడటం ఇక్కడ జరుగుతున్న దందా పరిమాణాన్ని బట్టబయలు చేస్తున్నాయి. ఇవి కేవలం బయట పడిన కొన్ని వాహ

## కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడు ల వెంటనే ఉపసంహరించుకోవాలి సిఐటియు డిమాండ్



**అక్షర్ రేఖ న్యూస్ యాచారం నవంబర్ 22 .2025** కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ ల అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే ఉపసమ రించుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది . సిఐటి యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు మాల్ వ్యవసాయ మార్కెట్లో హమా లి. కార్మికుల యూనియన్. ఆధ్వర్యంలో నిరసనలు చేయడం జరిగింది. ఈ సందర బంగా సిఐటియు యాచారం మండల కన్వీనర్ చందు . మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం.1. వేతనాల కోడ్ 2019.2 పారిశ్రామిక 2020..4. వృత్తి పరమైన భద్రత. ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ 2020. నవంబర్ 21.2025 నుండి అమలు చేయడానికి సిఐటియు తీవ్రంగా వ్యతి రేకిస్తుంది అని.4 లేబర్ కోడ్లు కనుక హామాలు అయితే కార్మిక నిబంధనలను సంక్షేమ ని తుంగలో తొక్కి పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం మే29. కార్మిక చట్టాల స్థానంల లో 4. లేబర్ కోడ్ లు బిజెపి ప్రభుత్వం తెచ్చిందని. ఆత్మ నిర్భర్ పేరుతో బిజెపి ప్రభుత్వం బరితెగించి కార్పో రేట్ రేట్ శక్తులకు. పెట్టుబడి దారులకు. దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు మార్చే కార్మికుల శ్రమను వారి సృష్టించిన సంపద అంతా కొల్లగొట్టేందుకు ప్రయత్నం చేయడమేనని అన్నారు కనుక కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4. లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కార్మికులను చైతన్యపరిచి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బట్టు సత్యనారాయణ నాయకులు కాగు నరసింహ సుజాత అబ్బయ్య జి జంగయ్య రెడ్డి మౌని నరసింహ తదితరులు పాల్గొన్నారు

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..

పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ వైరా నవంబర్ 22** నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్లతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జీళ్లచెరువు వెంకటేశ్వర స్వామి దేవస్థాన మహా అన్నదాన సత్రం మరియు కల్యాణమండపం ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ నవంబర్ 22** శనివారం కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలో వేంచేసివున్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతనంగా ఎస్. ఎస్. ఎల్. వి ఇన్ఫ్రా మేనేజంగ్ డైరెక్టర్ శ్రీ బోగా శ్రీనివాసరావు నిర్మించిన మహా అన్నదాన మరియు కల్యాణమండపం ప్రారంభోత్సవం ఈ రోజు రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదగా జరిగింది. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొన్నారు.


## పలు కుటుంబాలకు అండగా భూక్యా సురేష్ నాయక్




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ నవంబర్ 22** శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ 28,29 వార్డ్ ల నందు ఇటీవల మరణించిన గువ్వల. కృష్ణ మరియు ఇటీవల కింద పడి చేయి విరిగిన దరంపూరి. సావిత్రమ్మ కుటుంబాలను పరామర్శించి వారికి తన వంతుగా నిత్యావసర సరుకులు మరియు బియ్యం అందజేసి వారికి మరియు వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించి ఎల్ల వేళల వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినా ఖమ్మం జిల్లా కంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న, సుంకర. రమేష్, పొన్నేకంటి. నర్సింహారావు,జయప్రసాదరావు, కిరణ్, భద్ర చారి తదితరులు పాల్గొన్నారు

## చెలరేగిపోతున్న మద్యం మాఫియా

మణుగూరు కేంద్రంగా సిండికేట్ కసరత్తు
బ్రాండ్లు అన్ని బెల్ట్ షాపుల్లో సేల్స్ కానివి వైన్ షాపుల్లో



**అక్షర రేఖ మణుగూరు నవంబర్ 22:**ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరులో మద్యం మాఫియా మళ్లీ మద్యం మాఫియా చిలరేగి పోతుంది . బెల్ట్‌షాపుల రూపంలో అక్రమ మద్యం విక్రయాలు పెరిగిపోతుండగా, వాటికి చట్టవిరుద్ధ రక్షణ అందుతున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మణుగూరును కేంద్రంగా చేసుకుని ఒక ప్రత్యేక సిండికేట్ పునర్వ్యవస్థీకరణలో నిమగ్నమైందనీ, గ్రామాల వరకు నెట్‌వర్క్‌ను విస్తరించే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ సమాచారం. స్థానికంగా లైసెన్స్ పొందిన వైన్ షాపుల్లో విక్రయించాల్సిన ఎన్నో బ్రాండ్లు, తెలియని కారణాలతో బెల్ట్ షాపులకు మళ్లిపోతున్నాయన్నది ప్రజల్లో పెద్ద అనుమానంగా మారింది. వైన్ షాపుల్లో సేల్స్ తగ్గిపోతుండగా, అదే బ్రాండ్లకు బెల్ట్ షాపుల్లో అధిక డిమాండ్ నమోదవడం వినియోగదారులు, వ్యాపారులు, అధికారులు అందరిలోనూ చర్చనీయాంశమైంది. ప్రజలు మాత్రం ఈ అక్రమ వ్యాపారాల వల్ల సామాజిక సమస్యలు మరింత పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యువత మద్యం బానిసలవుతున్నదీ, రాత్రి వేళల్లో బెల్ట్ షాపుల వద్ద గుంపులు గుమికూడడం భద్రతా సమస్యలకు దారి తీస్తున్నదీ చెబుతున్నారు. మద్యం సరఫరా, పంపిణీ, రక్షణ వ్యవస్థలో ఉన్న లోపాలపై అధికారులు దృష్టి సారించాలి, అక్రమ విక్రయాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం మాఫియా కదలికలను గమనిస్తున్నామని, తగిన చర్యలు తీసుకుంటామని పోలీసు వర్గాలు చెబుతున్నప్పటికీ, ప్రజలు మాత్రం స్పష్టమైన ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.

# రామోజీ ఫిల్మ్ సిటీలో జ్ఞాన వినోదాల సందడి

ప్రగతి విద్యార్థుల స్ఫూర్తిదాయక విద్యా విహారం

**రాయికల్ నవంబర్ 22 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి విద్యాలయ విద్యార్థులు శనివారం హైదరాబాదులోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రామోజీ ఫిల్మ్ సిటీని సందర్శించారు. విద్యా విహార యాత్రలో భాగంగా నిర్వహించిన ఈ పర్యటన విద్యార్థులకు వినోదంతో పాటు అనేక ప్రత్యేకమైన జ్ఞానాన్నీ అందించింది. ఉదయం పాఠశాల నుంచి బయలుదేరిన విద్యార్థులు ఫిల్మ్ సిటీకి చేరుకున్న అనంతరం అక్కడి సిబ్బంది స్వాగతం పలికారు. పర్యటన సందర్భంగా విద్యార్థులు వివిధ సినిమా సెట్లు, షూటింగ్ లొకేషన్లు, థీమ్ పార్కులు, స్టంట్ షోలు, బర్డ్ పార్క్, బహుళ వినోద విభాగాలను ఆసక్తిగా వీక్షించారు. ఒకే ప్రాంతంలో దేశ విదేశాల నగరాల్లా రూపొందించిన సెట్లు, భారీ రాజభవనాలు, అడ్వెంచర్ జోన్లు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. సినిమా నిర్మాణంలో సాంకేతిక శాఖల పాత్ర, సెట్స్ డిజైన్, మేకప్, ఎడిటింగ్, కెమెరా వర్క్ వంటి అంశాలపై అక్కడి గైడ్‌లు వివరించిన తీరు విద్యార్థుల్లో కుతూహలం పెంచింది. అనేక సినిమాలు ఎలా నిర్మించబడతాయి? ఒక సాధారణ కథ ఎలా పెద్ద తెరపై అద్భుత దృశ్యాలుగా మారుతుంది? అనే విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్న విద్యార్థులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన లైవ్ షోలో చూపించిన స్టంట్



ప్రదర్శనలు, యాక్షన్ సీన్ల నిర్మాణ విధానం విద్యార్థులను మరింత ఆకట్టుకుంది. విద్యార్థులకు తోడుగా వచ్చిన అధ్యాపకులు ఈ యాత్ర విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో, కొత్త విషయాలపై అవగాహన పెంచడంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మొత్తం పర్యటన విద్యార్థుల్లో సహకారం, శ్రద్ధ, పరిశీలనా శక్తి వంటి లక్షణాలను అభివృద్ధి చేసిందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కూడా ఈ ప్రయాణం తమకు చిరస్థాయిగా గుర్తుండిపోయే అనుభవమని వ్యాఖ్యానించారు. పర్యటనను సమర్థవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. ఈ విద్యా విహారం ద్వారా విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, రంగుల ప్రపంచమైన సినిమా నిర్మాణంపై ఆసక్తి మరింత పెరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ పేర్కొన్నారు. ఈ విజ్ఞాన విహారయాత్ర లో 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషద్ స్కూల్ పిల్లలకు డ్రెస్సులు పంపిణీ



**జగిత్యాల రూరల్, నవంబర్22, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల మండలంలోని రూరల్ గ్రామం తటిపెల్లి గ్రామంలోని జిల్లా పరిషద్ పాఠశాల లోని విద్యార్థుల కు శ్రీ సత్య సాయి బాబా 100 జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణానికి చెందిన డాక్టర్ యంసాని ప్రదీప్ దంపతులు స్కూల్ లోని పిల్లలకు 130 డ్రెస్సులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు యం గంగాధర్ ప్రధానోపాధ్యాయులు, అబ్దుల్ లతీఫ్, కె చంద్రశేఖర్, సి ఏఛ్ గంగారాం, కె సవిత,జి సునీత,ఎన్ శ్రీకాంత్,బి దేవి , గ్రామ కమిటీ సభ్యులు బాకిశెట్టి గంగారాం, శ్రీపాదపు అశోక్, బకిశెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన తొలి జిల్లా పరిషద్ చైర్మన్



**జగిత్యాల రూరల్, నవంబర్22, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన అదిరవేణి రామవ్వ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోగా 2025 నవంబర్22 శనివారంరోజున వారిని పరామర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం త్వరగా ఇప్పించాలని అన్నారు. అలాగే జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామానికి చెందిన ఆరే తిరుపతి హార్వెస్టర్ ప్రమాదవశాత్తు కాలిపోగా వారిని కూడా పరామర్శించి ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ విరి వెంట జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి నాయకులు పొచమల్లు మల్లయ్య హరీష్ రంజిత్ మొగిలి రాజేష్ అఖిల్ సత్తన్న రమణ రాజేష్ తదితరులు ఉన్నారు.

## జిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ బాధ్యతల స్వీకరణ




**జగిత్యాల్ టౌన్, నవంబర్ 22 అక్షర రేఖ** జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా శ్రీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ గారు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను ను అందజేశారు.

## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గా ఎన్నికైన కోటగిరి ఆనందంకు అవోప వారిచే చిరు సన్మానం




**జగిత్యాల, నవంబరు22, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** ఇటీవల జరిగిన ఎన్నికలలో తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యవర్గానికి జాయింట్ సెక్రెటరీ బి2 గా కోటగిరి ఆనందం ఎన్నికైన సందర్భంగా జగిత్యాలజిల్లా అవోప అధ్యక్షుడుజగిత్యాల జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న ఏ ఎస్ ఐ రాజేశుని శ్రీనివాస్ కోటగిరి ఆనందం కు చిరు సన్మానం చేశారు ఏ ఎస్ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ కోటగిరి ఆనందం జగిత్యాల జిల్లా అవొప ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్నారు తను చేసిన సేవలు మరిచిపోలేనివి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాజేశుని శ్రీనివాస్ తో పాటు ఎలగందుల అజయ్, స్టేట్ ఆవోప కమిటీ మెంబర్, బండారి శివ, మెట్పల్లి ఆవోపా పట్టణ అధ్యక్షుడు, తాజా మాజీ అవొప పట్టణ మెట్పల్లి అధ్యక్షుడు, నందయ్య మాజీ పట్టణ అవొప ఉపాధ్యక్షుడు గంగాధర్ ఈ సందర్భాన్ని పురస్కరించుకొనివారికి చిరు సన్మానం చేసినారు వక్తలు మాట్లాడుతూ ఆనందం భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు

## గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే

**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం నవంబర్ 22.11/2025** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఆదివారం రోజు కార్యక్రమాలు ఉదయం 10 గంటలకు రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి ఇందిరమ్మ చీరెల పంపి నీ కార్యక్రమం లో పాల్గొంటారు. ఉదయం 11:30 ని,, నుండి 3 గంటల వరకు నియోజవర్గం లో పలు వివాహ శుభకార్యాలలో పాల్గొంటారు. మూడు 30 నిమిషాలకు ఇబ్రహీంపట్నం ప్రజాభవన్లో క్యాంప్ ఆఫీసులో మండలానికి సంబంధించిన డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తారు. కావున ఇట్టి కార్యక్రమం లోనే . అధికారులు. నాయకులు. మాజీ ప్రజా ప్రతినిధులు. ఫ్రెంట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి

## రోడ్డు డ్రైనేజీ ల కొరకై మున్సిపల్ కమిషనర్ కు బృందావన్ కాలని వాసులు వినతి పత్రం




**జగిత్యాల అర్భన్, నవంబర్22, అక్షర రేఖ న్యూస్ సురేష్ మానేరు** జగిత్యాల పట్టణము లోని దరూర్ శివారు లో గల బృందావన్ కాలని రోడ్ నెంబర్ 1లో కనీస వసతులు కరువై మురికి నీరు రోడ్డు పైకి చేరి నడిచి వెళ్లే వారికి అసోకర్యం ఉండటం మూలంగా కాలని సబ్యులంనందరు కలసి కట్టుగా పట్టణ మున్సిపాలిటీ కి వెళ్లి కమిషనర్ స్పందనకు వినతి పత్రాన్ని సమర్పించి త్వరగా డ్రైనేజి లు నిర్మించగలరు అని కోరారు

## వికారాబాద్ జిల్లా ఎస్పీ గా స్నేహ మోహ్రా





**వికారాబాద్ జిల్లా అక్షర రేఖ న్యూస్ జిల్లా/ నవంబర్ 22:** జిల్లా ప్రతినిధి వై నరసింహులు ఇక వికారాబాద్ జిల్లా ఎస్పీ బాధ్యతలను శ్రీమతి స్నేహమోహ్రా స్వీకరించారు. బాధ్యతలను స్నేహమోహ్రా స్వీకరించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ నారాయణ రెడ్డి నుండి బాధ్యతలు తీసుకున్నారు. జిల్లా లో ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడానికి కృషి చేస్తానని అదే విధంగా క్రైమ్ రేట్ తగ్గడానికి కృషి చేస్తానని చెప్పారు. హైదరాబాదు నుండి ఆమె వికారాబాద్ జిల్లాకు బదిలిపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న నారాయణరెడ్డి బదిలీపై వెళ్లారు. వికారాబాద్ జిల్లాలోని పరిగి వికారాబాద్ కొడంగల్ ప్రాంత ల డిఎస్పీలు జానయ్య, నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్ సీఐ లు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా కార్యక్రమాలపై అర్పిలతో ప్రత్యేక సమావేశం




**జమ్మికుంట, నవంబర్, అక్షర రేఖ :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా కార్యక్రమాలపై అర్పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శనివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూపరాణి, డీఎంసీ శ్రీవాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మెప్మాలో ఉన్న అర్పిలు మీకు కేటాయించిన ప్రతి సంఘానికి లోన్ ఇప్పించడం, వాటిని ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చూసుకోవాలన్నారు. కరీంనగర్ జిల్లాలో కొన్ని అంశాలలో జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నారని వారు అన్నారు. అలాగే అన్ని కార్యక్రమాలలో ముందుండాలన్నారు. అంతకుముందు పిడి గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా జమ్మికుంట మున్సిపాలిటీ కి వచ్చిన స్వరూపరాణికి టి.ఎల్.ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం మెప్మా లో అర్పిగా పని చేస్తున్న అబేదభాను పలు రకాల ఫోటో ఫ్రేమ్ లను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఆర్.ఏం. షేక్ మధార్, ఇంచార్జ్ టిఎంసి మల్లీశ్వరి, డిపిఎం సతీష్, శ్రీనిధి మేనేజర్ రాజేందర్, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, టి.ఎల్.ఎఫ్. ఓబిలు కవిత, గీత, లావణ్య, స్వర్ణరేఖ లతో పాటు ఆర్పీలు, సమాఖ్యల ఓబీలు పలువురు పాల్గొన్నారు.

## సమాజసేవ అంటే స్వాగతిస్తాం...

ఆ ముసుగులో మాకు అన్యాయం చేయడం ఏంటి...

నలుగురు చెప్పిన మాటనే లెక్కచేయరా...



**జమ్మికుంట, నవంబర్ 22, అక్షర రేఖ :** డబ్బులు అవసరం ఉన్న సమయంలో అంత మీరే... నాకు కొంత ఇల్లు స్థలం భూమి ఉంది తీసుకొని డబ్బులు ఇవ్వండి అని అట్టి భూమిని విక్రయించి ప్రస్తుతం మాకు ఊళ్లో ఉండేందుకు భూమి లేదు డబ్బులు ఇస్తాం మా భూమి మాకే ఇవ్వాలంటూ ప్రాధేయపడి చివరికి నలుగురు పెద్దమనుషుల సమక్షంలో ఒక తీర్మానం జరిగిన తర్వాత ఆ తీర్మానాన్ని ధిక్కరిస్తూ సమాజ సేవ ముసుగులో తమకు అన్యాయం చేస్తున్నాడంటూ ఓ బాధిత కుటుంబం ఆవేదన ఇది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం. ఇల్లందకుంట మండలం బూజునూరు గ్రామానికి చెందిన సరిగొమ్ముల రంజిత్ కుమార్, బాబురావు అన్నదమ్ములు ఇద్దరు కలిసి గతంలో తమ చిన్ననాన్నకు చెందిన మూడు గుంటల ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. అట్టి స్థలం వారి చిన్న నాన్న కొడుకు అయిన హరిప్రసాద్ (ఎన్నారై) ఇటీవల తమ వద్దకు వచ్చి తాను అమెరికాలో ఉన్నప్పుడు తన తండ్రి విక్రయించిన భూమిని తనకు మళ్ళీ ఇవ్వాలని అందుకు గ్రామంలోని మరోచోట మూడు గుంటల భూమిని కొనుగోలు చేసి ఇస్తానని పెద్ద మనుషుల సమక్షంలో ఒప్పుకున్నట్లు చెప్పారు. కొన్ని రోజుల తర్వాత తనకు గ్రామంలో భూమిని ఎవరు విక్రయించడం లేదని తమ భూమి తమకే ఇవ్వాలని అందుకు అవసరమైన డబ్బులను చెల్లిస్తానని ప్రాధేయపడడంతో పెద్ద మనుషుల సమక్షంలో మూడు గుంటల భూమికి రూ.1,50,000 ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. పెద్దమనుషుల తీర్మానాన్ని తాము సమ్మతించామని. మొదటి విడతగా 50వేల రూపాయలు ఇచ్చారని. నెల రోజుల తర్వాత మిగతా లక్ష రూపాయలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కాని తమకు ఇవ్వవలసిన లక్ష రూపాయల డబ్బులను ఇవ్వకుండానే సదరు స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టుకుంటున్నాడని ఆరోపించారు. పెద్ద మనుషుల నిర్ణయాన్ని దిక్కరించి అక్రమంగా నిర్మాణం చేపడుతున్న ఇంటికి రాజాగృహ అని పేరు పెట్టి స్థానిక యువకులను స్వచ్ఛంద సేవ పేరుతో తప్పుదోవ పట్టిస్తున్నాడని అన్నారు. ఇట్టి విషయంపై ఇల్లందకుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయడం జరిగిందని. ఫిర్యాదు విచారణలో ఉండగానే.. ఎవరి మాటలు లెక్కచేయకుండా హరిప్రసాద్ ఏకపక్షంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని అన్నారు. న్యాయబద్ధంగా తమకు ఇవ్వాల్సిన లక్ష రూపాయలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని. సమాజసేవ చేస్తామంటే తాము కూడా స్వాగతిస్తామని అన్నారు. ప్రస్తుతం తమకు ఆరోగ్యం సహకరించడం లేదని. తమను ఇబ్బందులకు గురి చేయకుండా సమాజ సేవ చేస్తానని ముందుకు వస్తున్న హరిప్రసాద్ తమకు రావలసిన డబ్బులను ఇవ్వాలని కోరారు.

## కామారెడ్డి జిల్లాలో చేసిన కార్యక్రమాలు చేయబోయిన కార్యక్రమాలు



**అక్షర రేఖ ప్రతినిధి నవంబర్ 22 కామారెడ్డి** 23/11/2025 రోజున రెండవ విడత ఇచ్చిన మాట ప్రకారం గౌరవ కామారెడ్డి శాసనసభ సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి తన స్వంత నిధులతో చేపట్టిన పనుల ప్రారంభోత్సవాల పూజా కార్యక్రమాలలో పాల్గొనబోయే కార్యక్రమాల వివరాలు1) పూజ 2)7-30 - సిద్దిరామేశ్వర నగర్ ముదిరాజ్ సంఘం కళ్యాణ మండలం భూమి పూజమీ కుంటా లక్ష్మారెడ్డి కామారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ 22/11, 8:25 జూఎరి ం91 83309 20619: ప్రధాన కార్యాలయం వద్ద 6 హామీలపై (18 ఏళ్లు పైబడిన విద్యార్థులకు స్కూటీ) తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై జరిగిన నిరసన కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు శ్రీఏమరియు హైదరాబాద్ యొక్క ఇతర ముఖ్యమైన నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది.

# కామారెడ్డి జిల్లా లోని జిపిఓల ఆవిర్భావ సభ సమస్యలు

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి నవంబర్ 22** జిల్లాసమస్యల పరిష్కారానికే జీపీవోల ఆవిర్భావ సభ సమస్యల పరిష్కారానికే జీపీవోల ఆవిర్భావ సభ జీపీవోల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికే జీపీవోల ఆవిర్భావ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిరంజీవి ముదిరాజ్ తెలిపారు. పట్టణంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. కామారెడ్డిజి 7:05 సమస్యల పరిష్కారానికే జీపీవోల ఆవిర్భావ సభ కామారెడ్డి జీపీవోల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికే జీపీవోల ఆవిర్భావ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిరంజీవి ముదిరాజ్ తెలిపారు. పట్టణంలో శనివారం సాయంత్రం ఆయన పట్టణంలోని ఆర్?అండ్?బీ గెస్ట్?హౌస్?లో మీడియాతో మాట్లాడారు. ఈనెల 23న హైదరాబాద్?లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామ పరిపాలన ఉద్యోగ అసోసియేషన్ నూతన ఆవిర్భావ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జీపీవో ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఈ సభలో చర్చిస్తామన్నారు. దీన్ని ఒక్కసారి తినండి మీ పురుష బలం 10 రెట్లు పెరుగుతుంది. ఎలాగో తెలుసుకోవడానికి క్లిక్ చేయండి ఈ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథులుగా రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి.అచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి జీపీవోలు అధికసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జీపీవోలు మాణిక్యం, సూరజ్ కుమార్, సంజీవులు, అశోక్, భాస్కర్, రాజు, సాయిలు, రవి, సంతోష్ రెడ్డి, ప్రవీణ పాల్గొన్నారు. 29 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత 8:54 కామారెడ్డిడీసీసీ అధ్యక్షుడిగా నగేశ్? రెడ్డి.. నగరాధ్యక్షుడిగా 8:42 తాజావార్తలు కాంగ్రెస్? జిల్లా అధ్యక్షుల నియామకం 8:41 కామారెడ్డి ఇసుక అక్రమ రవాణాకు కార్లతో పైలెటింగ్?.. షాక్? ఇచ్చిన పోలీసులు 8:18 కామారెడ్డి ఏకాగ్రత పెంచుకోవడానికి భక్తి ఒక మార్గం: ఎమ్మెల్యే 6:13



కామారెడ్డి మద్యం మత్తులో పోలీస్ స్టేషన్లో హంగామా : ఏడుగురిపై కేసు 5:06 కామారెడ్డి కామారెడ్డి జిల్లాలో కవిత జనంబాట : జాగృతి జిల్లా అధ్యక్షుడు సంపత్ గౌడ్ 2:39 కామారెడ్డి నకిలీ నోట్ల తయారీ ముఠా సభ్యుడిపై పీడీ యాక్ట్? 6:44 కామారెడ్డి శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వం తగదు: ఎస్పీ 29 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడిగా నగేశ్? రెడ్డి.. నగరాధ్యక్షుడిగా బొబ్బిలి రామకృష్ణ కాంగ్రెస్? జిల్లా అధ్యక్షుల నియామకం ఇసుక అక్రమ రవాణాకు కార్లతో పైలెటింగ్?.. షాక్? ఇచ్చిన పోలీసులు అంతర్జాలంలో ప్రకటనల కొరకు సంప్రదించండి

## జగిత్యాల జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్ లో వింటర్ కార్నివాల్




**జగిత్యాలటౌన్, నవంబర్ 22, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలోని జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్ లో వింటర్ కార్నివాల్ పేరిట కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు శీతాకాలంలో ఎలా ఉండాలి అనే అంశాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ శీతాకాలంలో పగటి సమయం తక్కువగా ఉండి మరియు రాత్రి సమయం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ సీజన్ లో చాలా ఆరోగ్యకరమైన పండ్లు మరియు కూరగాయలను లబిస్తవి కాబట్టి ఆరోగ్యం గా ప్రజలు ఉండాలి అంటే తాజా ద్రాక్ష, యాపిల్స్, క్యారెట్లు, కాలీఫ్లవర్, జామ మరియు మరిన్ని తినడానికి అవకాశం పొందుతారు. ఇంకా, ఈ సీజన్లో చాలా అందమైన పువ్వులు పూస్తాయి అని అన్నారు. అదే విధంగా శీతాకాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, ధరించాల్సిన దుస్తువుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గాజంగి నందయ్య గారికి శు భాకాంక్షల వెల్లువ



**జగిత్యాల్ టౌన్ నవంబర్ 22 అక్షర రేఖ** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు గాజంగి నందయ్య గారికి ఇందిరా భవన్ లో శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల కాంగ్రెస్ నాయకులు

## బట్టి జగపతిని పరామర్శించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, నవంబర్ 22(అక్షర రేఖా న్యూస్):** మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ బట్టి.జగపతికి హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో కాలికి శాస్త్ర చికిత్స జరిగింది. ఈ సందర్భంగా శనివారం అపోలో ఆసుపత్రిలో బట్టి. జగపతిని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు.హరీష్ రావు,మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి లు పరామర్శించారు.బట్టి జగపతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని తెలిపారు. అనంతరం డాక్టర్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. వీరి వెంట మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల. ఆంజనేయులు, శంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు, జగపతి కుటుంబ సభ్యులు సతీమణి లలిత కుమారుడు బట్టి.ఉదయ్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తున్నాను: కడియం శ్రీహరి

**వరంగల్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ నెల 23వ తేదీలోపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సభాపతి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన స్పందిస్తూ, తనకు నోటీసులు అందాయని తెలిపారు. అయితే, వివరణ ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని సభాపతిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు.సభాపతి ఇచ్చిన గడువులోగా వివరణ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. సభాపతి తీసుకునే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికార పార్టీతో కలిసి పనిచేస్తున్నందునే స్టేషన్ ఘనపూర్‌కు పెద్ద ఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన వెల్లడించారు. తాను ఎవరికీ భయపడని వ్యక్తినని అన్నారు. ఒకవేళ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వస్తే తాను తిరిగి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తారనే నమ్మకం తనకు ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ మంగంపల్లి అల్వాల రోడ్డు

**వనపర్తి :** పెద్దమందడి మండలంలోని పలు గ్రామీణ రహదారులకు మహర్దశ చేకూరింది. రూ. 5 కోట్ల రూపాయలతో పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామం నుంచి అల్వాల గ్రామం వరకు.రూ 5 కోట్ల రూపాయలతో గట్ల కానాపురం నుంచి అల్వాల క్రాస్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం పనులక ఈ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ

# డ్వాక్రా రుణ వేధింపులతో మహిళల ఆవేదన

భట్టి కాన్వాయ్‌ని ఆపి ఫిర్యాదు చేసిన గోవిందాపురం,ఆళ్లపాడు మహిళలు 10 లక్షల రుణానికి 15 లక్షలు వసూళ్లు చేస్తున్న అధికారులపై ఆగ్రహం బోనకల్ అక్షర రేఖ డ్వాక్రా రుణాల పేరుతో జరుగుతున్న వేధింపులు అక్షర రేఖచెలరేగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాయన్నపేట గ్రామానికి చేరుకోగానే ఆళ్లపాడు, గోవిందపురం గ్రామాలకు చెందిన మహిళలు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకుని తమ ఆవేదన వ్యక్తం చేశారు మహిళలు సమసమూహంగా మంజూరు చేశారు కానీ ఇప్పుడు 15 లక్షలు కట్టాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నరన్నారు. వసూలు పేరుతో ఇంటి.. ఇంటికి వచ్చి బెదిరిస్తున్నారని ఆరోపించారు. మా మీద అధిక వడ్డీలను బలవంతంగా మోపుతున్నారు" అని మహిళలు భట్టి విక్రమార్కకు తెలియజేసారు వాస్తవ రుణం కంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేయడం చట్టవిరుద్ధం అని, దీనిపై వెంటనే



విచారణ జరిపి, మహిళలను వేధిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి మహిళల ఫిర్యాదును జాగ్రత్తగా విని, తక్షణమే అధికారులను పిలిచి నివేదిక

## విద్యోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు యేభూషి రామస్వామి ప్రధమ వర్ధంతి



**జమ్మికుంట, నవంబర్ 22, అక్షర రేఖ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎంపీపీ, కీ?శే? యేబూషి రామస్వామి " ప్రధమ వర్ధంతి " శనివారం రోజున విద్యోదయ హై స్కూల్ హాస్టల్ క్యాంపస్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, పుర ప్రముకులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు తదితరులు వేల సంఖ్యలో పాల్గొని కీ?శే? యేబూషి రామస్వామికి పూలతో నివాళులు అర్పించి సహపంక్తి భోజనాలు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి..

**జిల్లా కలెక్టర్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఓబుల్ రెడ్డి అక్షర రేఖ న్యూస్ నవంబర్ 22** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ డాక్టర్ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో చేయగలిగిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు. మాచారెడ్డి మండలం చిరునోముల గ్రామానికి చెందిన తనకు బ్రాంచ్ పరిధిలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా లష్కర్ గా నియామకం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇరిగేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమీషన్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీలర్లకు కమీషన్ ఇప్పించాలని కోరుతూ



దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. కామారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మార్క్ ఫెడ్ ద్వారా ఖరీఫ్ పెసర పంటను కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎం మార్క్ నగరానికి తన కుమారుడు తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్నాడని, తన కోడలికి అమరవీరుల కుటుంబానికి అందించే ప్రభుత్వ ఉద్యోగం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్వో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా అధికారులు, కలెక్టర తదితరులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్ గ్రామంలోగల్లి లో మంచినీటి తిప్పలు



**అక్షర రేఖ న్యూస్ (నవంబర్ 22 కామారెడ్డి ప్రతినిధి )** కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రెండు మూడు రోజులకు ఒకసారి మిషన్ భగీరథ ట్యాంక్ నుంచి నీళ్లు సరఫరా చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది.ట్యాంకు నుండి సరఫరా చేస్తున్న నీళ్లు అరకురగా వస్తున్నాయి. మాకు సరిపోవడం లేదని కాలనీలో నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నీల్లు రాక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు నీటి ఇబ్బందులు ఉన్నాయని అధికారులు కు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు.ఇప్పటికైన అధికారులు చర్యలు చేపట్టి మా యొక్క ఎస్ టి కాలనీలో నివసిస్తున్న పేద ప్రజలకు మంచినీళ్లు అందించాలని కోరుతున్నారు.

# నిర్దేశిత లక్ష్యం ప్రకారం చేప పిల్లలు విడుదల పూర్తి చేయాలి.




డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
మధిర నియోజకవర్గ పరిధిలోని నీటి
వనరులలో 77 లక్షల చేప పిల్లల విడుదల
మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను
విడుదల చేసిన డిప్యూటీ సీ ఎం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ మధిర, నవంబర్ -22** నిర్దేశిత లక్ష్యం ప్రకారం నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న చేయనున్నట్లు తెలిపారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి మత్స్యకారులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి ఈ కార్యక్రమం చేపపట్టామన్నారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

కార్మిక గనుల శాఖ మాత్యులు వివేక్ వెంకటస్వామి



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, నవంబర్ 22(అక్షర రేఖా న్యూస్):** నర్సాపూర్ నియోజకవర్గంలోనీ రాయరావ్ చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్సాపూర్ శాసన సభ నియోజకవర్గ పరిదిలోని (108) మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో గల (5668) సభ్యులకు జీవనోపాది కలుగుట వలన వారి యొక్క జీవన ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. మత్స్య కార్మికులు ఆర్థికంగా బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ చెరువులో 93,500 ల వేల చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

## సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే.ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ ...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, నవంబర్ 22(అక్షర రేఖా న్యూస్):** సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమై ఎన్నికల అవగాహన సదస్సులలో అధికారులు పాల్గొంటున్న కారణంగా ఆయా శాఖల అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు ప్రజలందరూ 24-11-2025 సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

# పొలిశెట్టిగూడెంలో దిగుమతి శాఖ అధ్యక్షులు వడ్డే వెంకటేశ్వర్లుకు ఘన స్వాగతం

**తొలిసారిగా సొంతఊరు పొలిశెట్టిగూడెం వస్తున్న వెంకటేశ్వర్లుకు గ్రామ ప్రజలు బాంబులతో ఘన స్వాగతం**

**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ నవంబర్ 22** చాంబర్ ఆఫ్ కామర్స్ 2025 ఎన్నికల్లో ఖమ్మం రూరల్ మండలం, పొలిశెట్టిగూడెం గ్రామస్తుడు వడ్డే వెంకటేశ్వర్లు దిగుమతి శాఖ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శనివారం విజయం సాధించి సొంత గ్రామమైన పొలిశెట్టిగూడెంకు వడ్డే వెంకటేశ్వర్లు వస్తున్న సందర్భంగా మొదటిగా గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజలు బాంబుల మూతలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఖమ్మం రూరల్ ఎస్సై వడ్డే వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వడ్డే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తాను మారుమూల గ్రామమైన పొలిశెట్టిగూడెంలో జన్మించినప్పటికీ ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఒక మార్కర్ గా, మార్కెట్లో దిగుమతిశాఖ, ఎగుమతిశాఖలకు గుమస్తాగా, ఒక కమిషన్ ఏజెంట్ గా అంచెలంచెలుగా ఎదుగుతూ వ్యాపార పరంగా ఒక నెంబర్ వన్ బ్రాండ్ గా ఎదగగలిగానన్నారు. గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలో రామాలయ నిర్మాణం, స్మశానవాటిక ఏర్పాటు, పాఠశాల అభివృద్ధి, పలు సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారాన్ని అందించానని, అదేవిధంగా ఈ గ్రామానికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మోడల్ మార్కెట్ గా రూపుదిద్దుకుంటున్న సందర్భంగా రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ లో తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించానని గ్రామ రైతుల పంటలకు నష్టం జరగకుండా చూస్తానన్నారు. రానున్న మోడల్ మార్కెట్లో రైతులకు గిట్టుబాటు ధర, సకాలంలో చెల్లింపు, ప్రత్యేక విశ్రాంతి భవనం, తగిన గుర్తింపు ఉండే విధంగా కృషి చేస్తానన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజలు రైతులు వడ్డే వెంకటేశ్వర్లను శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతిశాఖ ప్రధాన కార్యదర్శి యర్ర



అప్పారావు, ఈసీ మెంబర్లు కందిబండ నరసింహారావు, బండి సతీష్, మల్లెల అప్పారావు, జుట్టుకొండ చైతన్య, రాయపూడి రవి, సిరికొండ వెంకటేశ్వర్లు, సాదే శంకర్, జంగిలి రమణ, సారిక పాపారావు, రాయల శ్రీనివాసరావు, ఏ.ఆర్.కె మధు, సెంట్రల్ ఈసీ నెంబర్లు పోట్ల రామనాథం, వంగవీటి హరీష్, మాటేటి కిరణ్, గిరి 786 లతోపాటు చెరుకు రవి, కొమ్ముగిరి రమేష్, అల్లి సాబు, మామిడాల వెంకటేష్, మాసారపు శ్రీను, మాసారపు సత్యనారాయణ, వడ్డే రామయ్య, వడ్డే కొండయ్య, భూక్య సంతు, కళ్యాణపు రామారావు, అల్లెం సత్యంరెడ్డి, శివ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల కార్మికులకు ఉపాధి మహిళలకు ఆత్మ గౌరవం

**ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత**

**అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం**

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల :** ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి పథకంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, మహిళల ఆత్మ గౌరవానికి తోడ్పడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట రైతు వేదికలో "మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి" కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్ హెచ్ జీ ల నుంచి రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు. మహిళల ఆర్థిక ప్రగతికి కోట్లాది రూపాయల లోన్లు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు.అంగన్వాడీ ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్య, వైస్ ఛైర్మన్ ప్రసాద్, డీఆర్డీఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ రామకృష్ణ, తహసీల్దార్ ఫరూక్, ఎంపీడీఓ శశికళ, ఏపీఎం, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ లక్ష్యం

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా చర్యలు.



**వనపర్తి :** గ్రామ గ్రామాన ఇందిరమ్మచీరల పంపిణీ కార్యక్రమం ఓఒం మేఘారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని, మహిళా ఆర్థిక స్వావలం బనను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి జంగమయ్యపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పనులు చేపట్టిందన్నారు,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, ఆదర్శ పాఠశాలలో మహిళా అధ్యక్షురాలు, పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసి బస్సుల కొనుగోలులో మహిళా సమాఖ్యల భాగస్వామ్యం, వడ్డీ లేని రుణాలు, విద్యార్థులకు వసతి మెస్ చార్జీల పెంపు లాంటి అనేక పథకాలను మహిళలకు ఉపయోగపడే విధంగా అనునిత్యం మహిళా అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటుపడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు .కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ క్రమంలోనే ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రం లోని కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు .సొంత కూతురికి, సొంత చెల్లెలికి విలువ ఇవ్వకుండా మాట్లాడే ఎతీబ నాయకులు నేడు నీతులు వల్లించడం విడ్డూరమన్నారు.పదేళ్ల కాలంలో మహిళలను పట్టించుకోని పట్టించుకోని నాయకులు నేడు గ్రామాల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధాలు ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు .రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించి తనకు బలంగా నిలవాలని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి సులభం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు .ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మిగులుతారని ఏ ఒక్కరికి అవకాశం ఇవ్వకూడదని ఆయన సూచించారుకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ జడ్పిటిసి లు వెంకటస్వామి, రమేష్ గౌడ్, వేణుగోపాల్, నాయకులు మణిగిల్ల తిరుపతి రెడ్డి, శ్రీశైలం యాదవ్, మహిళా సమాఖ్య సభ్యురాలు అధికారులు దళితులు పాల్గొన్నారు.

# అన్నం శ్రీనివాసరావు సేవలు ఎనలేనివి

**వేలాది అనాథ శవాలకు దహన సంస్కారాలు నిర్వహించిన అన్నం ఫౌండేషన్**

**వందలాది అభాగ్యులు, అనాథలను హక్కున చేర్చుకుంటున్న శ్రీనివాసరావు**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ నవంబర్ 22** ఎందరో అనాథలు, అభాగ్యులను చేరదీసి వారికి అనేక రకాలుగా సేవలు అందిస్తున్న సామాజిక సేవకుడు, సంఘసంస్కర్త అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు సేవలు ఎనలేనివి అని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలో జరిగిన యూనియన్ జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశంలో అన్నం శ్రీనివాసరావును ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ గజమాలతో శాలువా కప్పి, ప్రశంసా పత్రంతో కూడిన మెమెంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామనారాయణ మాట్లాడుతూ ఖమ్మంలో అన్నం ఫౌండేషన్ ద్వారా అనేక సేవలందిస్తున్న అన్నం శ్రీనివాసరావు జిల్లాలో చేస్తున్న సేవలను కొనియాడారు. మనుషులు సైతం సంఘటన స్థలానికి వెళ్లేందుకు వీలుకాని ప్రదేశాలకు వెళుతూ అక్కడ పడి ఉన్న శవాలకు దహన సంస్కారాలు నిర్వహించటం అందరి వల్ల కాదన్నారు. సొంత వారిని సైతం దూరం చేసిన కరోనా మహమ్మారికి బలై ప్రాణాలు వదిలిన ఎందరినో వారి సొంత కుటుంబ సభ్యులు పట్టించుకోకుండా వదిలేసిన అనేక సంఘటనలలో అన్నం శ్రీనివాసరావు దగ్గరుండి దహన సంస్కారాలు నిర్వహించటం ఆయన చేసిన సేవలు విలువ కట్టలేనివని అన్నారు. అన్నం శ్రీనివాసరావు చేసిన సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సన్మాన గ్రహీత అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు 30 వేల అనాథ శవాలకు దహన సంస్కారాలు చేసినట్లు వెల్లడించారు. కరోనా సమయంలో దాదాపు 2000 కరోనా బారిన పడి మృతి చెందిన వారికి దగ్గరుండి దహన సంస్కారాలు చేశానని తెలిపారు. వందలాదిమంది మతిస్థిమితం లేని అనాథలు, అభాగ్యులను చేరదీసి వారికి సరైన వైద్యం అందించి కోలు కున్న తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలలో తన అవసరం మేరకు పోలీస్ వ్యవస్థ ఇతర సామాజిక సంఘ సేవకులు అందించిన సమాచారం మేరకు అక్కడ వారికి సేవలందించానని వివరించారు. ఖమ్మంలో తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నం ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో దాదాపు 200 మంది గుడ్డి, చెవుడు, మూగ, వయోవృద్ధులు ఉన్నారని కొంతమంది మంచానికే పరిమితమైన వారు సైతం ఉన్నారని వారందరికీ నిత్యం బాగోగులు చూసుకుంటూ వారి అవసరాలు తీరుస్తున్నామని చెప్పారు. దీంతోపాటు గత ఎన్నో ఏళ్లుగా రైలు ప్రమాదంలో చనిపోయి ఛిద్రమైన భాగాలను సైతం ఒక్కొక్కటిగా చేర్చిన అనేక సంఘటనలను గుర్తు చేశారు. మనుషులకే కాకుండా ప్రాణాలు వదిలిన మూగ జీవులకు సైతం తాను అవసరమైన మేరకు సేవలందిస్తున్నానని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన అనేక సంఘటనలో పోలీసు డిపార్టుమెంటు, సామాజిక సేవకులు, అక్కడివారు ముందుగా తనకు సమాచారం ఇస్తారని వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి అవసరమైన సేవలందించటం తనకు అలవాటుగా మారిందన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావుతో పాటు రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయినపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ**

**రాజన్న సిరిసిల్ల :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు కూరగాయలు పరిశీలించారు మెనూ ప్రకారం చికెన్, మటన్ కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు ఈ సందర్భంగా విద్యాలయం లో 6వ, 9 వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధపెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు తాము అనుకున్న ఉద్యోగాలు,ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**పీ హెచ్ సీ తనిఖీ**

బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖా నలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు వసతులపై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ

## మంగంపల్లి అల్వాల రోడ్డు

**వనపర్తి :** పెద్దమందడి మండలంలోని పలు గ్రామీణ రహదారులకు మహర్దశ చేకూరింది. రూ. 5 కోట్ల రూపాయలతో పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామం నుంచి అల్వాల గ్రామం వరకు.రూ 5 కోట్ల రూపాయలతో గట్ల కానాపురం నుంచి అల్వాల క్రాస్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం పనులక ఈ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామానికి పక్కా రోడ్ల నిర్మాణం జరుగుతుందని దీంతో గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు

## నూతన వస్త్రాల అందించిన ఎమ్మెల్యే

**వనపర్తి :** పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామా తండాకు చెందిన ఉన్స్ వాత్ దేవి, ఉన్నా వత్ శంకరమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే వారికి నూతన వస్త్రాలను అందించి అభినందించారు.మంగంపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల చెన్నమ్మ నూతన గృహప్రవేశానికి సైతం ఎమ్మెల్యే హాజరై నూతన వస్త్రాలను అందించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు అభినందనలు తెలియజేశారు.ఈ

# 50% మించొద్దు

-మొదటిపేజీ తరువాయి

మొదటి ఎన్నికలకు అనుగుణంగా) అనుసరించాలి. మహిళలకు సంబంధించి ఎస్టీ, ఎస్సీ, బీసీ అన్ రిజర్వ్‌డ్ కేటగిరీలను ప్రత్యేక కేటగిరీలుగానే పరిగణించి రిజర్వేషన్లు కేటాయించాలి. వంద శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలను (అన్ని వార్డులను) ఎస్టీలకే రిజర్వ్ చేయాలి.

**వార్డు సభ్యులకు ఇలా..**

వార్డు సభ్యుల స్థానాలకు..ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరీల రిజర్వేషన్లు కులగణన (ఎస్ఈఈఈపీసీ)%–%2024 సర్వే ప్రకారమే ఖరారు చేయనున్నారు. వార్డు సభ్యుల స్థానాల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేస్తారు. అయితే ప్రతి కేటగిరీలో సీట్ల రిజర్వేషన్‌ను కమిషన్ సూచనల ప్రకారమే చేయాలి. ఈ రిజర్వేషన్లను కూడా వీలైనంత మేర రొటేషన్ పద్ధతిలోనే చేయాలి.
కులగణన (ఎస్ఈఈఈపీసీ)%–%2024 సర్వేకు అనుగుణంగా ప్రతి గ్రామ పంచాయతీలోని వార్డుల వారీగా ప్రతి కేటగిరీ (ఎస్టీ, ఎస్సీ, బీసీ) జనాభా లెక్కలను అవరోహణ (డిసెండింగ్) పద్ధతిలో సిద్ధం చేయాలి.
దీనికి అనుగుణంగా మొదట ఎస్టీలకు (డిసెండింగ్ ఆర్డర్‌లో) 2019 మొదటి ఎలక్షన్‌లో కేటాయించిన సీట్లను మినహాయించి, మిగతా వార్డులను ఎస్టీలకు రిజర్వ్ చేసే విషయం పరిగణనలోకి తీసుకోవాలి.
అదేవిధంగా ఎస్సీ, బీసీ కేటగిరీల్లోనూ గతంలో (మొదటి ఎన్నికల్లో) చేసిన రిజర్వేషన్లను మినహాయించి మిగతా వాటికి రిజర్వేషన్లు ఖరారు చేయాలి. ఈ కేటగిరీల రిజర్వేషన్ల ఖరారు పూర్తయ్యాక మిగిలిపోయిన వాటిని అన్ రిజర్వ్‌డ్‌గా పరిగణించాలి.
ఇక ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఆన్ రిజర్వ్‌డ్.. అన్ని కేటగిరీల్లో 50 శాతం మహిళలకు కేటాయించేందుకు లాటరీ పద్ధతిని అనుసరించాలి. మహిళా రిజర్వేషన్లకు సంబంధించి ఎస్టీ (మహిళ), ఎస్సీ (మహిళ), బీసీ (మహిళ), అన్ రిజర్వ్‌డ్ (మహిళ)..ఇలా సెపరేట్ కేటగిరీలుగా చేయాలి. 2018 పంచాయతీరాజ్ చట్టానికి అనుగుణంగా.. 2019లో జరిగిన మొదటి ఎన్నికల తర్వాత రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు చేయాల్సి ఉన్నందున, ఆ తర్వాత జరిగే ఎన్నికలను రెండో సాధారణ ఎన్నికలుగా పరిగణించాల్సి ఉంటుంది. అయితే 2019 ఎన్నికల తర్వాత కొత్తగా నోటిఫై చేసిన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే ఎన్నికలను మొదటి ఎన్నికలుగానే పరిగణిస్తారు.

**పెన్ డ్రైవ్‌లో పెట్టి పంపాలి**

జిల్లాల్లో సర్పంచ్, వార్డు సభ్య స్థానాలకు ఖరారు చేసిన రిజర్వేషన్లకు సంబంధించిన గెజిట్, స్కాన్డ్ కాపీలు పెన్‌డ్రైవ్‌లో పెట్టి ఈ నెల 24నఉదయం 10 గంటల లోగా పంచాయతీరాజ్ కమిషనరేట్ కార్యాలయానికి పంపించాలని జిల్లా కలెక్టర్లను పీఆర్ఆర్‌డీ డైరెక్టర్ డా.జి సృజన ఆదేశించారు. ముందుగానే పూర్తిచేస్తే ఆదివారమైనా తమ కార్యాలయంలో అందజేయవచ్చని తెలిపారు. మహిళలకు 50 శాతం సీట్లు రిజర్వ్ చేసేందుకు లాటరీ పద్ధతిని అనుసరించనున్నందున.. అది అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

**ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు**

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టానికి చేసిన సవరణలకు అనుగుణంగా మార్గదర్శకాలు జారీ చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్లు (జిల్లా ఎన్నికల అధికారులు) అన్ని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా.. వార్డు సభ్యులకు, సర్పంచ్ పదవులకు ప్రత్యక్ష పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ కేటగిరీల్లో సర్పంచ్ పదవులకు రిజర్వేషన్ ఖరారు బాధ్యత రెవెన్యూ డివిజనల్ అధికారులకు (ఆర్డీవోలకు) అప్పగించారు.

# మన కవులు రత్నాలు

-మొదటిపేజీ తరువాయి

గొంతెత్తుతారని చెప్పారు. కవులు రాసే పాటలు, పద్యాల్లో, కళాకారుల కళలో జనజీవన స్థితి ఆవిష్కృతమవుతుందని, అంతటి మహా కవులు తెలంగాణలో మాత్రమే ఉన్నారన్నారు. కానీ రాష్ట్రం వచ్చిన తర్వాత కవులు, కళాకారుల గొంతు వినిపించకుండా కుట్ర జరిగిందని సీఎం విమర్శించారు. శనివారం రవీంద్రభారతిలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన అందెశ్రీ సంతాప సభకు ఆయన హాజరయ్యారు. అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం మాట్లాడారు.

**ప్రతి పాఠ్య పుస్తకం తొలిపేజీలో 'జయ జయహే తెలంగాణ'**

'రాష్ట్రంలో పదేళ్ల పాటు కవులు, కళాకారుల గొంతు అణచివేశారు. ఉద్యమ సమయంలో వారి కృషికి ఏమాత్రం ప్రచారం జరగకుండా కుట్ర చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన 'జయ జయహే తెలంగాణ'గీతాన్ని కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ భవిష్యత్తరాలకు కవులు, కళాకారుల రచనలు తెలియకుండా జాగ్రత్తపడ్డారు. పదేళ్ల పాటు ఏలిన దొరలు అధికారం శాశ్వతమనే భావనలో ఇలాంటి కుట్ర చేశారు. కానీ తెలంగాణ సమాజం చైతన్యవంతమైంది. చూడడానికి అమాయకంగా కనిపించినప్పటికీ అవసరమైనప్పుడు పోరాట పటిమను అద్భుతంగా ప్రదర్శిస్తుంది. పదేళ్లపాటు దొరల ప్రభుత్వం పెన్నులపై మన్ను కప్పే ప్రయత్నం చేస్తే.. ఆ పెన్నులే గన్నులై మొలిచాయి. దొరల గడీలను పగలగొట్టి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.

**వర్గీకరణతో వైరం సమసిపోయింది**

షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ ప్రక్రియను న్యాయ సమస్యలు లేకుండా చట్టబద్ధంగా అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన



వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఈ చర్యలు పూర్తి చేశాం. వర్గీకరణతో ఎన్నో ఏళ్లుగా దళిత కులాల మధ్య ఉన్న వైరం సమసిపోయింది. ఇప్పటివరకు ఉన్నత చదువులకు అర్హత సాధించని కులాలు కూడా వర్గీకరణ ప్రక్రియతో సీట్లు దక్కించుకున్నాయి. ఎంబీబీఎస్ సీట్లు సాధించిన కులాలు కూడా ఇప్పుడు ఉన్నాయి. ప్రజాప్రభుత్వం కృషి ఫలితంగా ఈ విజయం సాధ్య మయ్యింది..'అని రేవంత్ చెప్పారు. కాగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన కవులు, కళాకారులు పాటలతో అందెశ్రీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**అందెశ్రీ పేరిట స్మృతి వనం**

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 'జయ జయహే తెలంగాణ'గీతానికి రాష్ట్ర గీతంగా గుర్తింపు ఇచ్చింది. ఇప్పుడు ప్రతి పాఠ్య పుస్తకం మొదటి పేజీలోనే అది ప్రచురితమవుతుంది. దీంతో భవిష్యత్తరాలకు ఆ పాట విలువ తెలుస్తుంది. గద్దర్, అందెశ్రీ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. అందెశ్రీ పేరిట ఒక స్మృతి వనాన్ని నిర్మిస్తాం. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన 9 మంది కవులకు 300 గజాల ఇంటిస్థలం ఇచ్చాం. భారత్ ఫ్యూచర్ సిటీలో వారికి అందమైన ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత మంత్రి రాజనర్సింహకు అప్పగిస్తున్నా. వారి కుటుంబాలకు రూ.కోటి ఆర్థిక సాయాన్ని కూడా అందించాం.'అని సీఎం వివరించారు.

# అజ్ఞాతం వీడి లొంగిపోండి

హైదరాబాద్

'అజ్ఞాతం వీడి బయటకు రండి. మీకు ఎలాంటి సమస్యలు ఉండవు. మీరు ఏ రకంగా బయటకు వస్తారన్నది మీ ఇష్టం. మీడియా ద్వారానా, మీకు తెలిసిన రాజకీయ నాయకుల ద్వారానా లేక ప్రభుత్వ ఉద్యోగుల ద్వారానా అనేది మీ ఇష్టం. మీపై ఎలాంటి వేధింపులు లేకుండా చూస్తాం'అని డీజీపీ బి.శివధర్‌రెడ్డి మావోయిస్టులకు పిలుపునిచ్చారు. మావోయిస్టుల లొంగుబాటు విషయంలో తెలంగాణ ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని.. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఈ విషయాన్ని స్పష్టం చేశారని చెప్పారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాచలం%–%కొత్తగూడెం%–%అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజనల్ కమిటీ కార్యదర్శి కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ సహా 37 మంది మావోయిస్టులు డీజీపీ ఎదుట లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళలు, 12 మంది పురుషులు ఉన్నారు. తమ వద్ద ఉన్న ఒక ఏకే%–%47, రెండు ఎస్ఎల్ఆర్‌లు, నాలుగు .303 రైఫిళ్లు, ఒక జీ3 తుపాకీతోపాటు వివిధ కాలిబర్లకు చెందిన 346 తూటాలను పోలీసులకు అప్పగించారు.
ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్, ఐజీ సుమతితో కలిసి డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడారు. అంతర్గత విభేదాలు, కూంబింగ్‌లతో పెరిగిన ఒత్తిడి, అనారోగ్య కారణాలతో మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులపై ఉన్న రివార్డు మొత్తం రూ. కోటీ 41 లక్షల 5 వేలను డీడీ రూపంలో వారికి అందజేశారు.
రాష్ట్రానికి చెందిన మావోయిస్టులకు ప్రభుత్వపరంగా సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వారికి తక్షణ సాయం కింద రూ. 25 వేల చొప్పున అందించారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు మొత్తం 465 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారని డీజీపీ తెలిపారు.

**మీరు కూడా లొంగిపోండి..**

తెలంగాణకు చెందిన 59 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ తెలిపారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణేశ్, పసునూరి నరహరి కాగా, వివిధ రాష్ట్రాల్లో స్టేట్ కమిటీ సభ్యుల స్థాయిలో 10 మంది ఉన్నట్లు చెప్పారు.
వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు ఈరెడ్డి పవనానందరెడ్డి, డీకేజెడ్‌సీ మెంబర్‌గా జోడే రత్నాభాయ్ అలియాస్ సుజాత, డీకేజెడ్‌సీ సభ్యుడు లోకేటి చందర్ అలియాస్ ప్రభాకర్, డీకేజెడ్‌సీ కమ్యూనికేషన్ వింగ్ ఇన్‌చార్జి శేఖర్ అలియాస్ మంటూ, తెలంగాణ స్టేట్ కమిటీ ఇన్‌చార్జి బడే చుక్కారావు అలియాస్ దామోదర్, స్టేట్ కమిటీ సభ్యులుగా కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేశ్, ముప్పిటి సాంబయ్య అలియాస్ సుదర్శన్, మేకల మనోజ్ అలియాస్ వినోద్, కర్రా వెంకట్‌రెడ్డి, గంగిటి సత్యనారాయణరెడ్డి అలియాస్ విజయ్‌లు ఉన్నట్లు డీజీపీ తెలిపారు. వారంతా లొంగిపోవాలని సూచించారు.

**అనారోగ్యంతోనే లొంగిపోయాం**

మారుతున్న పరిస్థితుల్లో మావోయిస్టు పార్టీ లో ఉండి పనిచేయడం కష్టంగా మారడంతోపాటు అనారోగ్య సమస్యలతోనే బయటకు వచ్చామని కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్, ముచ్చకి సోమడా మీడియాకు తెలిపారు. పార్టీ అనుమతితోనే పోలీసుల ఎదుట సరెండర్ అయ్యామన్నారు. మిగిలిన వారిని సైతం జనజీవన స్రవంతిలోకి రావాలని కోరారు. అయితే ప్రస్తుతం మావోయిస్టు పార్టీ నాయకుడు ఎవరనేది తమకు తెలియదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**లొంగిపోయింది వీరే..**

' కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ (తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాచలం%–%కొత్తగూడెం%–%అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజనల్ కమిటీ కార్యదర్శి)
' అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్ (రాష్ట్ర కమిటీ సభ్యుడు)

## అంతర్జాతీయ స్థాయిలో వేడుకలు

-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.
అన్ని విభాగాలు తమ భవిష్యత్ లక్ష్యాలన్ని కళ్లకు కట్టించే ఆడియో, వీడియో ప్రదర్శనలు, ప్రజెంటేషన్లు తయారు చేసుకోవాలని సూచించారు. దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, అన్ని రంగాల్లో పేరొందిన పారిశ్రామికవేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని ఆదేశించారు. వేడుకలకు వచ్చిన అతిథులకు తగిన వసతి సదుపాయాలతోపాటు అత్యున్నత భద్రత కల్పించాలని కోరారు. ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని, అన్ని విభాగాలు సమన్వయంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. సమ్మిట్‌కు ఏర్పాట్లలో భాగంగా 25 నుంచి శాఖల వారీగా సమీక్షలు నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు.

**3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం**

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటంలో క్రియాశీల పాత్ర పోషించాల్సిన అన్ని విభాగాలు గ్లోబల్ సమ్మిట్‌లో కీలకంగా పాలుపంచుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను దిశానిర్దేశం చేసే ఈ డాక్యుమెంట్‌లో పొందుపరిచిన అంశాలపై సంబంధిత విభాగాలతో ఈ నెల 25 నుంచి వరుసగా సమీక్షిస్తానని చెప్పారు. అభివృద్ధిలో కీలకమైన రంగాలు, అందులో పాలుపంచుకునే అనుసంధాన విభాగాలన్నింటితో ఒక్కో సమీక్ష సమావేశం నిర్వహిస్తామ ని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతోపాటు రెండేళ్ల ప్రగతి, తెలంగాణ రైజింగ్%–%2047లో ఆయా విభాగాల పాత్రపై ప్రధానంగా సమీక్ష జరుపుతామన్నారు. ఇప్పటికే ప్రజల అభిప్రాయాలు, సలహాలు సూచనలతోపాటు అన్ని రంగాల్లోని నిపుణుల దూరదృష్టితో తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్%–% 2047 రూపకల్పన జరిగిందని తెలిపారు. వివిధ విభాగాల అధికారులతో నిర్వహించే సమీక్షల్లో వచ్చే విలువైన సలహాలు, నిర్దిష్టమైన సూచనలను పొందుపరిచి డాక్యుమెంట్‌కు తుదిరూపం ఇస్తామని అభిప్రాయపడ్డారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి పాల్గొన్నారు.

## ఐదుగురు ఎమ్మెల్యేలకు డీసీసీ పీఠాలు

హైదరాబాద్

బడుగువర్గాలకు పెద్దపీట వేస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ)లకు కొత్త అధ్యక్షులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. మొత్తం 36 మంది డీసీసీ అధ్యక్షుల పేర్లను ప్రకటించగా... వీరిలో ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక కార్పొరేషన్ ఛైర్మన్ ఉన్నారు. గతానికి భిన్నంగా ఈసారి ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ నగరాలకు తొలిసారిగా డీసీసీ అధ్యక్షులను నియమించారు. ఖమ్మం డీసీసీకి దీపక్ చౌదరిని, కరీంనగర్‌కు అంజన్‌కుమార్‌ను, నిజామాబాద్‌కు బొబ్బిలి రామకృష్ణలను పార్టీ నియమించింది. ఈ మూడు జిల్లాల్లోని మిగతా ప్రాంతాలకు ఒక్కో డీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేశారు. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎవర్నీ నియమించకుండా పెండింగ్‌లో పెట్టారు.

**సామాజిక సమతౌల్యంతో...**

పదవుల భర్తీలో సామాజిక సమతౌల్యాన్ని పాటించడంతో పలువురు బడుగువర్గాల నేతలకు డీసీసీ పీఠాలు దక్కాయి. 15 మంది బీసీలను, ఐదుగురు ఎస్టీలను, ముగ్గురు ఎస్సీలను డీసీసీ అధ్యక్షులుగా నియమించారు. ఎస్టీల్లో లంబాడీ సామాజికవర్గానికి చెందిన ముగ్గురు, గోండు సామాజికవర్గానికి చెందిన ఇద్దరు ఉన్నారు. లంబాడీలకు మంత్రివర్గంలో చోటులేదని ఆ వర్గం నుంచి అభిప్రాయం వ్యక్తమవుతున్న నేపథ్యంలో పెద్దపీట వేశారు. ఇద్దరు ముస్లింలకు, ఓ క్రైస్తవ మైనార్టీ నేతకు డీసీసీ పదవి దక్కింది.

**తొలిసారి శాసనసభ్యులు...**

తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన మేడిపల్లి సత్యం (చొప్పదండి)ని కరీంనగర్‌కు, రాజ్‌ఠాకూర్ (రామగుండం)ను పెద్దపల్లికి, వెడ్మ బొజ్జు (ఖానాపూర్)ను నిర్మల్‌కు, చిక్కుడు వంశీకృష్ణ (అచ్చంపేట)ను నాగర్‌కర్నూల్‌కు, బీర్ల అయిలయ్య (ఆలేరు)ను యాదాద్రి భువనగిరి డీసీసీ అధ్యక్షులుగా పార్టీ ఎంపిక చేసింది. క్రిస్టియన్ ఆర్థిక సంస్థ ఛైర్మన్ కె.దీపక్‌జాన్‌ను సికింద్రాబాద్‌కు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డిని వనపర్తి డీసీసీ అధ్యక్షుడిగా నియమించింది.

**ఐదుగురు మహిళలు**

మొత్తం 36 మంది డీసీసీ అధ్యక్షుల్లో ఐదుగురు మహిళలున్నారు. వారు అంక్షారెడ్డి (సిద్దిపేట), ఆత్రం సుగుణ (కుమురంభీం ఆసిఫాబాద్), తోట దేవిప్రసన్న (భద్రాద్రి), లకావత్ ధన్వంతి (జనగామ), భూక్యా ఉమా (మహబూబాబాద్). ప్రస్తుత సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి కుమార్తె అంక్షారెడ్డిని ఆయన స్థానంలో నియమించడం గమనార్హం. నర్సారెడ్డిపై ప్రత్యర్థి వర్గం తీవ్ర ఆరోపణలు చేయడంతో పార్టీ క్రమశిక్షణ కమిటీ విచారణ చేస్తున్న నేపథ్యంలో ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది.

**శ్రేణుల అభిప్రాయాలు సేకరించి...**

డీసీసీ అధ్యక్షుల ఎంపిక నేపథ్యంలో ఏఐసీసీ నియమించిన పరిశీలకులు గత నెలలో క్షేత్రస్థాయిలో పర్యటించి... పార్టీ శ్రేణుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఒక్కో డీసీసీకి సామాజికవర్గాల వారీగా ముగ్గురు నేతల పేర్లతో జాబితాను ఏఐసీసీకి వారు సమర్పించారు. అందులో నుంచి ఒక్కో పేరును అధికారికంగా ప్రకటించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మల పేరు ప్రకటిస్తారని ప్రచారం జరిగినా జాబితాలో ఆ స్థానం లేకపోవడం గమనార్హం. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరూ లేకపోవడం, డీసీసీ అధ్యక్ష పదవి భర్తీ కూడా దాంతో ముడిపడి ఉండటంతో ఎవరి పేరూ ప్రకటించలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## వైద్య ఆరోగ్య శాఖలోని దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించండి



హైదరాబాద్

వైద్య ఆరోగ్య శాఖలోని వివిధ విభాగాల్లో దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కోరింది. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో శనివారం సంఘం ప్రతినిధులు దామోదర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వైద్య విధాన పరిషత్తు(టీవీవీపీ)ను సెకండరీ హెల్త్ సర్వీస్‌గా మార్చాలనే ప్రతిపాదన ఉందని, ఇది అమలు కాకపోవడంతో టీవీవీపీలోని వైద్యులు, సిబ్బంది పదోన్నతులపై ప్రభావం పడుతోందన్నారు. ఉస్మానియా, గాంధీ వైద్య కళాశాలల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయాలని, పెరిఫరల్ మెడికల్ కాలేజ్ అలవెన్సు మంజూరు చేయాలని, జీవో 142 సవరణతోపాటు డీహెచ్, డీఎంఈ, టీవీవీపీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అధ్యక్షుడు నరహరి, కార్యదర్శి లాలూ ప్రసాద్ రాథోడ్, కోశాధికారి ఎంకే రౌఫ్, ఉపాధ్యక్షుడు దీన్‌దయాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే ఓటు ఎవరికో!

బెంగళూరు/శివాజీనగర/బనశంకరి

కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య పోటీ తీవ్ర స్థాయికి చేరింది. ఒప్పందం మేరకు తనను సీఎం చేయాల్సిందేనని డీకే గట్టిగా పట్టుబట్టారు. మరోవైపు పూర్తిగా ఐదేళ్లు తననే సీఎంగా కొనసాగించాలని, అత్యధికంగా ఎమ్మెల్యేల మద్దతు తనకే ఉందని సిద్ధరామయ్య చెబుతున్నారు. శుక్రవారం దాకా ఢిల్లీ కేంద్రంగా ఇరు వర్గాల నేతలు కాంగ్రెస్ అధిష్టానంపై ఈ మేరకు ఒత్తిడి తెచ్చారు. ఈ సమస్యకు త్వరగా పరిష్కారం చూపకపోతే చాలా నష్టపోవాల్సి వస్తుందని గ్రహించిన అధిష్టానం వెంటనే రంగంలోకి దిగింది. ఈ క్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బెంగళూరుకు వచ్చారు. స్వతహాగా కర్ణాటకకు చెందిన మల్లికార్జున ఖర్గేకు ఇక్కడి రాజకీయాలపై పూర్తిగా అవగాహన ఉండడంతో సమస్య పరిష్కారానికి బరిలోకి దిగారు. శుక్రవారం రాత్రి కూడా డీకే శివకుమార్ బెంగళూరులో ఖర్గేతో సమావేశమై చర్చించారు. అధికార మార్పిడికి అంగీకరించాలని డీకే శివకుమార్ ఒత్తిడి చేశారు. డీకే సోదరుడు సురేశ్, డీకే వర్గం ఎమ్మెల్యేలు కూడా శివకుమార్ వెంట ఉన్నారు. వారి డిమాండ్లు, విజ్ఞప్తులను ఖర్గే సావధానంగా విన్నారు. డీకే శివకుమార్ అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రస్తుత రాజకీయ సంక్షోభంపై సుదీర్ఘంగా డీకే శివకుమార్‌తో చర్చించారు.

**సీఎం తాజా ప్రతిపాదన!**

సిద్ధరామయ్య శనివారం ఖర్గేతో కలిసి మాట్లాడారు. తననే సీఎంగా కొనసాగించాలని కోరారు. తనకే ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని చెప్పినట్లు సమాచారం. డీకే శివకుమార్ వంటి ప్రభావవంతమైన నాయకుడిని దీటుగా ఎదుర్కొనేందుకు.. ఆయన మద్దతుదారు ఎమ్మెల్యేలు, ఆశావహులను నియంత్రించేందుకు తన వర్గం నుంచి మరో ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఉండాలని సిద్ధరామయ్య ప్రతిపాదించినట్లు తెలిసింది.
ప్రస్తుతానికి హైకమాండ్ నేరుగా చర్యలు తీసుకోనప్పటికీ బెంగళూరు, ఢిల్లీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. సిద్ధరామయ్య కూడా వరుస భేటీలతో తన వర్గాన్ని బలోపేతం చేసుకుంటుండటం కనిపిస్తోంది.



**ఆచితూచి అడుగులు వేస్తున్న అధిష్టానం**

రానున్న రెండున్నరేళ్లు కూడా తానే సీఎం అంటూ సిద్ధరామయ్య వ్యాఖ్యలు చేయడం, ఇందుకు ప్రతిగా 'విష్ యు ఆల్ ది బెస్ట్. సిద్ధరామయ్యకు మంచి జరగాలి' అంటూ డీకే శివకుమార్ కౌంటర్ ఇవ్వడంతో ఈ వివాదం మరింత రాజుకుంది. ఈ నేపథ్యంలో ఎవరికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే ఏ ముప్పు వస్తుందోనన్న తలనొప్పి ప్రస్తుతం హైకమాండ్‌కు ఏర్పడింది.
సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఇరు వర్గాలకు అంగీకారయోగ్యమైన నిర్ణయాన్ని తీసుకోవాలని, తద్వారా పార్టీని, ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని ఆచితూచి అడుగులు వేస్తోంది. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, ఆ తర్వాత ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్ణయాన్ని వెల్లడించాలని చూస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి నుంచి బెంగళూరు సదాశివనగరలోని మల్లికార్జున ఖర్గే నివాసం బిజీబిజీగా మారింది. వరుసగా నేతలు భేటీ అయ్యేందుకు తరలివస్తున్నారు. ఖర్గేతో సమాలోచనలు చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**ఒకే వేదికపై సిద్ధరామయ్య, శివకుమార్**

కర్ణాటక సీఎం మార్పుపై చర్చ జోరందుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్ ఒకే వేదికపై ఆత్మీయంగా మాట్లాడుకోవడం చర్చనీయాంశంగా మారింది. బెంగళూరు హెబ్బాళలో జరిగిన ప్రపంచ మత్స్య దినాచరణలో వారిద్దరూ కలిసి పాల్గొన్నారు. చేపల పెంపకం, తదితర విషయాలపై శివకుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. సిద్ధరామయ్య కూడా ప్రతిస్పందిస్తూ తల ఊపారు.
కర్ణాటక రాజకీయాల్లో పెను మార్పులు: కుమారస్వామి రానున్న రోజుల్లో కర్ణాటక రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని కేంద్ర మంత్రి హెచ్‌డీ.కుమారస్వామి జోస్యం చెప్పారు. శనివారం బెంగళూరులో జేడీఎస్ పార్టీ రజతోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం మార్పు అంటూ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను గమనిస్తుంటే రానున్న రోజుల్లో ఎవరూ ఊహించని రాజకీయ మార్పులు ఖాయం అన్నారు. ఎవరు ఏ నిర్ణయం తీసుకుంటారో చెప్పడానికి వీలులేని పరిస్థితి నెలకొందన్నారు.

# జీ20 సౌభాగ్యానికి నాలుగు సూత్రాలు

జోహన్నెస్‌బర్గ్

ప్రపంచ అభివృద్ధి ప్రాధాన్యతలపై పునరాలోచన చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రాధాన్యతల్లో మార్పులు చేర్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. సమగ్ర, సుస్థిరాభివృద్ధి నమూనాలను ఆచరించాలని పేర్కొన్నారు. నాగరికత అందించిన విజ్ఞానం నుంచి అభివృద్ధి నమూనాను స్వీకరించాలని అన్నారు. జీ20 సభ్యదేశాల సౌభాగ్యమే లక్ష్యంగా నాలుగు కీలక సూత్రాలను ప్రతిపాదించారు. ప్రపంచ సంప్రదాయ విజ్ఞానాన్ని ఒకచోట భద్రపర్చి, భవిష్యత్ తరాలకు అందించేలా చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. ఆఫ్రికా యువతలో నైపుణ్యాలు పెంచాలన్నారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, విపత్తుల సమయంలో సహకరించుకోవడానికి సభ్యదేశాలన్నీ కలిసి ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అలాగే మాదక ద్రవ్యాలు%-% ఉగ్రవాదుల భాగస్వామ్యాన్ని అంతం చేయడానికి సభ్యదేశాలు కలిసికట్టుగా పనిచేయాలని ఉద్ఘాటించారు. దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో శనివారం జీ20 దేశాల అధినేతల సదస్సు ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ప్రధానంగా నాలుగు అంశాలను ప్రస్తావించారు. ప్రపంచ అభివృద్ధి విధానాలపై పునరాలోచన చేయాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయపడ్డారు. సరైన వనరులు, పర్యావరణ సమతుల్యత లేని ప్రాంతాలు అభివృద్ధిలో వెనుకంజలోనే ఉండిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితిలో తప్పనిసరిగా మార్పు రావాలన్నారు. భారతీయ నాగరికత విలువల్లో అంతర్భాగమైన 'సమీకృత మానవతావాదం' ప్రపంచమంతటా అభివృద్ధి, పర్యావరణానికి మధ్య సమతూకం సాధించడానికి దోహదపడుతుందని వివరించారు.

**భవిష్యత్ తరాలకు సంప్రదాయ విజ్ఞానం**

"కాల పరీక్షకు నిలిచిన సుస్థిర జీవన విధానాలను పరిరక్షించుకోవాలి. ఇందుకోసం జీ20 ఆధ్వర్యంలో ప్రపంచ సంప్రదాయ విజ్ఞానాన్ని భద్రపర్చుకోవాలి.




ఆరోగ్యం, పర్యావరణం, సామాజిక సంబంధాలు వంటి అంశాలపై ప్రాచీన విజ్ఞానాన్ని రికార్డు చేసి, భవిష్యత్ తరాలకు అందించాలి. వాతావరణంపై ప్రతికూల ప్రభావాలు పెరగడంతోపాటు ప్రజల జీవన విధానాలు అనూహ్యంగా మారిపోతున్న నేటి తరుణంలో ఇది చాలా అవసరం.

**సర్టిఫైడ్ ట్రైనర్లను తయారు చేద్దాం**

ప్రపంచ ప్రగతికి ఆఫ్రికా ప్రగతి అత్యంత కీలకం. ఆఫ్రికా యువత అభివృద్ధి, సాధికారత కోసం వారికి నైపుణ్యాలు నేర్పించాలి. ఇందులో భాగంగా జీ20 నేతృత్వంలో ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ కార్యక్రమాన్ని ప్రారంభించాలి. దీనికి జీ20 దేశాలన్నీ సహకరించాలి. తొలుత శిక్షకులకు శిక్షణ ఇవ్వాలి. వచ్చే పదేళ్లలో కనీసం 10 లక్షల మంది సర్టిఫైడ్ ట్రైనర్లను తయారు చేద్దాం. ఈ ట్రైనర్లు ఆఫ్రికా యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు. తద్వారా లక్షలాది మందికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**సంక్షోభ సమయాల్లో సహకారానికి..**

ఆరోగ్య సేవల కోసం జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్‌ను ఏర్పాటు చేద్దాం. జీ20 సభ్యదేశాల నుంచి సుశిక్షితులైన వైద్య నిపుణులు ఈ బృందంలో చేరాలి. సభ్యదేశాల్లో ఎక్కడైనా ఆరోగ్య అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు, ప్రకృతి విపత్తులు విరుచుకుపడినప్పుడు ఈ నిపుణులు తక్షణమే రంగంలోకి సేవలందిస్తారు.

**మాదక ద్రవ్యాలతో పెనుముప్పు**

ఫెంటానిల్ వంటి సింథటిక్ డ్రగ్స్ మానవాళికి పెనుముప్పుగా మారుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రజల ఆరోగ్యాన్ని, సామాజిక స్థిరత్వాన్ని, భద్రతను దెబ్బతీస్తున్నాయి. ఉగ్రవాద ముఠాలు డ్రగ్స్ వ్యాపారంలోనూ ఆరితేరిపోతున్నాయి. డ్రగ్స్%-%టెర్రర్ బంధాన్ని దీటుగా ఎదుర్కోవాల్సిందే. మాదక ద్రవ్యాల వ్యవస్థలను నాశనం చేయాలి. అక్రమ నగదు ప్రవాహాన్ని అడ్డుకోవాలి. ఉగ్రవాదులకు నిధులందించే వనరులను బలహీనపర్చాలి. ఇవన్నీ జరగాలంటే ప్రపంచదేశాల ఐక్య కార్యాచరణ కావాలి. మాదక ద్రవ్యాలు%-%ఉగ్రవాదుల బంధాన్ని కూకటివేళ్లతో పెకిలించడానికి 'డెడికేటెడ్ జీ20 కార్యక్రమం' ప్రారంభిద్దాం" అని మోదీ అన్నారు.

**అరుదైన మూలకాలపై దృష్టిపెడదాం**

'అరుదైన మూలకాలు, సహజ భూఅయస్కాంత పదార్థాలపై దృష్టిపెట్టాలి. కొత్త బ్యాటరీలపైనే ఆధారపడకుండా రీసైక్లింగ్, పట్టణప్రాంతాల్లో వాడేసిన డిజిటల్ వస్తువులు, ఉపకరణాల నుంచి అరుదైన మూలకాల సేకరణతో అర్బన్ మైనింగ్ చేద్దాం. వాడేసిన బ్యాటరీలను గ్రిడ్ స్టెబిలైజర్, బ్యాకప్ పవర్ వంటి రంగాల్లో సద్వినియోగం చేయడంతోపాటు సంబంధిత రంగానికి అనువైన ఆవిష్కరణలపై దృష్టిసారిద్దాం' అని మోదీ అన్నారు.

**భారత్, ఆస్ట్రేలియా, కెనడా త్రైపాక్షిక భాగస్వామ్యం**

సాంకేతిక పరిజ్ఞానంతోపాటు నూతన ఆవిష్కరణల విషయంలో పరస్పరం సహకరించుకోవడానికి భారత్, ఆస్ట్రేలియా, కెనడా జట్టుకట్టబోతున్నాయి. ఈ త్రైపాక్షిక భాగస్వామ్యాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రకటించారు. ఆయన శనివారం జోహన్నెస్‌బర్గ్‌లో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బానీస్, కెనడా ప్రధాని కార్నీతో సమావేశమయ్యారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్‌లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నామన్నారు.

# మొన్న అలా! ఇవాళ ఇలా!!

సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తాను గవర్నరు, రాష్ట్రపతి విధుల్లో వేలు పెట్టేది లేదని పరోక్షంగానైనా స్పష్టంగానే తెలియబర్చింది. రాష్ట్రపతి రిఫరెన్స్ ద్వారా అడిగిన ప్రశ్నలకు ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్ తన అభిప్రాయాల్ని ఏకగ్రీవంగా వెలిబుచ్చింది. కొండొకచో కార్యనిర్వాహక వ్యవస్థ అధికారాన్నీ, వాదననూ బలపర్చింది. శాసన వ్యవస్థకు, కార్య నిర్వాహక వ్యవస్థకు నడుమ ఏర్పడగల వివాదానికి 'మీరూ మీరే చూసుకోండి గానీ నన్ను ఇన్వాల్వ్ చేయొద్దు' అన్న తరహాలో జవాబులిచ్చింది. ఈమధ్య గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వివాదాలు ఎక్కువవుతున్నాయి. కేంద్రంలో ఒక పార్టీ ప్రభుత్వం, రాష్ట్రంలో తన్మదీయ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి వివాదాలు వస్తున్నాయి. రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లు గవర్నర్ సంతకం పెడితేనే చట్టంగా మారుతుంది. ఆయన సంతకం పెట్టాలి, లేదా తిప్పి పంపాలి లేదా రాష్ట్రపతి అభిప్రాయాన్ని కోరుతూ పంపాలి. ఇలా ఏదో ఒక నిర్ణయం ఎప్పటిలోగా తీసుకోవాలన్నది రాజ్యాంగం చెప్పలేదు. అది ఆధారం చేసుకొని కొంతమంది గవర్నర్లు ఎటూ తేల్చకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారు. దాని వల్ల ప్రజలెన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం తాను చట్టాన్ని అందివ్వలేని స్థితిలో పడుతుంది. ఇలాంటి కేసుల్లో గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది ఏమంటే మరీ జాప్యం చేసిన బిల్లుల్ని ఆటోమేటిక్‌గా ఆమోదం పొందినట్లు అనుకోవాలని! అయితే ఇప్పుడు అదే సుప్రీం కోర్టు అలా ఆటోమేటిక్ ఆమోదం (డీమ్డ్ అస్సెంట్) అన్నది రాజ్యాంగ బద్ధం కాదంది. అలాగే రాష్ట్రపతి, గవర్నర్ నిర్ణయం తీసుకోవడంపై ఎలాంటి గడువూ లేదంది. పైగా వారి నిర్ణయాలు న్యాయ సమీక్షకు అతీతం అని కూడా అభిప్రాయ పడింది. అయితే బిల్లులపై జాప్యం చెయ్యడం అన్యాయమని తోస్తే వాటిపై కాల పరిమితి పెట్టే అవకాశం కోర్టు తీసుకుంటుందని చెప్పింది. స్థూలంగా రాష్ట్రపతి, గవర్నర్‌ల అధికారాల పట్ల, కేంద్రం వాదన పట్ల సానుకూల ధోరణితో ఉంది తీర్పు.

## జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణానికి విదేశీ అతిథులు

న్యూఢిల్లీ

భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆరు దేశాల నుంచి విదేశీ ప్రతినిధుల బృందం హాజరుకానుంది. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ కార్యక్రమంలో నేపాల్, భూటాన్, శ్రీలంక, మారిషస్, కెన్యా దేశాల ప్రధాన న్యాయమూర్తులు పాల్గొననున్నారు. అలాగే మలేసియా నుంచి ఓ బృందం రానుంది. విదేశాలకు చెందిన ఐదుగురు సీజేలు, ఆరుగురు న్యాయమూర్తులతో పాటు వారి కుటుంబ సభ్యులు కలిపి మొత్తం 15 మంది అతిథులు హాజరుకానున్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విదేశీ బృందం రానుండటం ఇదే తొలిసారి. అలాగే వీరంతా భారత రాజ్యాంగ దినోత్సవం(నవంబరు26న) కార్యక్రమంలోనూ పాల్గొంటారు.
ఇదీ నేపథ్యం.. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్‌లోని ప్రభుత్వ పీజీ కాలేజీలో డిగ్రీ చదువుకున్నారు. రోహ్‌తక్ లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి 1984లో లా డిగ్రీ అందుకున్నారు. అదే ఏడాది హిసార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించిన ఆయన న్యాయవాద వృత్తిలో అనతికాలంలోనే రాణించారు. 2000లో 38 ఏళ్ల వయసులో హరియాణా అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. సుప్రీం కోర్టులో పలు రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని సమర్థించిన తీర్పుతో సహా పలు ముఖ్యమైన నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. కాగా, దేశవ్యాప్తంగా వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న 5కోట్లకు పైగా కేసుల పరిష్కారానికి కృషి చేయడం, వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా 'గేమ్ చేంజర్' మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడానికి సీజేఐగా అత్యంత ప్రాధాన్యం ఇస్తానని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. సోమవారం సీజేఐగా ప్రమాణం చేయనున్న నేపథ్యంలో శనివారం ఆయన తన నివాసంలో మీడియాతో ముచ్చటించారు. న్యాయమూర్తులు, తీర్పులపై ఆన్‌లైన్ ట్రోలింగ్ వంటి విషయాలు తనను ఎప్పుడూ కలవరపెట్టలేదన్నారు. సహేతుకమైన విమర్శలు ఎప్పుడూ ఆమోదయోగ్యమని అన్నారు.

**జస్టిస్ గవాయ్ తొలి బౌద్ధ సీజేఐ**

పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ న్యాయమూర్తుల నియామకంలో కీలక పాత్ర పోషించారు. సీజేఐగా దాదాపు తన 6 నెలల పదవీ కాలంలో ఎస్సీ కేటగిరికి చెందిన 10 మందిని, బీసీ కేటగిరి నుంచి 11 మందిని దేశంలోని వివిధ హైకోర్టులకు న్యాయమూర్తులుగా నియమించారు. సీజేఐగా సేవలు అందించినవారిలో జస్టిస్ గవాయ్ తొలి బౌద్ధుడు, రెండో దళితుడు కావడం విశేషం.

## సీఎం చేయకపోతే నా దారి నాదే!

బెంగళూరు


ఇన మాట ప్రకారం, ముందస్తు ఒప్పందంలో భాగంగా మిగిలిన పదవీ కాలంలో తనకు సీఎం పదవి ఇవ్వాల్సిందేనని, లేదంటే తనదారి తాను చూసుకుంటానని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌కు తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్య సీఎం కుర్చీని వదిలేందుకు ఏమాత్రం సిద్ధంగా లేకపోగా, మిగిలిన కాలమంతా తానే సీఎంనంటూ పదేపదే వ్యాఖ్యలు చేయడంతో డీకే శివకుమార్ తాడో పేడో తేల్చుకోవడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుని సిద్ధరామయ్యతో రాజీనామా చేయించాలని డీకే శివకుమార్ ఒత్తిడి తెస్తున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ప్రయోగించి తనను జైలుకు పంపించినా బేషజాలకు పోకుండా, బెదిరింపులకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీకి నమ్మకంగా పని చేశానని అధిష్టానం వద్ద గట్టిగా చెప్పినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో.. డీకే శివకుమార్ సమావేశమై చర్చించారు. కేపీసీసీ అధ్యక్షుడిగా ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీని స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. హైకమాండ్ మాటకు కట్టుబడి ప్రారంభంలో సీఎం పదవిని వదులుకుని డిప్యూటీ సీఎం పదవితో సర్దుకున్నానని తెలిపారు. ఇప్పటివరకు ఎన్ని అవాంతరాలు ఎదురైనా, ఎన్ని భిన్న స్వరాలు వినిపించినా తాను పార్టీకి విధేయుడిగానే వ్యవహరించానని తెలిపారు. సంపూర్ణంగా హైకమాండ్‌పై విశ్వాసాన్ని కనపరిచానని, ఇలాంటి తనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టినట్లు తెలిసింది.

**ఢిల్లీలో రహస్య మంతనాలు**

ఢిల్లీలో డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్‌తో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇదివరకే సమావేశమై చర్చించారు. అధికార మార్పిడిపై వీరిద్దరి మధ్య సుమారు 45 నిమిషాలకు పైగా చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేలు ఢిల్లీ యాత్ర చేపట్టారు. బెంగళూరులోని కొందరు ఎమ్మెల్యేలు డీకే శివకుమార్, సీఎం సిద్ధరామయ్య ఇళ్లకు క్యూలు కడుతున్నారు. ఇద్దరితో మాట్లాడి రాజీ కుదిర్చే ప్రయత్నాలు సాగిస్తున్నారు. శివకుమార్ మాత్రం ఎవరి మాట వినేందుకు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. 2028 అసెంబ్లీ ఎన్నికల నాటికి సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తామని ఏఐసీసీ కొందరు నేతల ద్వారా శివకుమార్‌ను బుజ్జగించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అందుకు కూడా శివకుమార్ అంగీకరించలేదని, భవిష్యత్తులో ఏమి జరుగుతుందో ఎవరికి తెలుసంటూ ప్రశ్నించినట్లు సమచారం. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 140 మంది ఎమ్మెల్యేలతో స్పష్టమైన మెజారిటీ ఉందని, 2023 జూలైలో హైకమాండ్ ఇన మాటకు కట్టుబడి ఉండాలని డీకే శివకుమార్ తేల్చి చెప్పారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రెండున్నరేళ్ల వరకు సిద్ధరామయ్య సీఎంగా, తాను ఉప ముఖ్యమంత్రిగా.. లోకసభ ఎన్నికల వరకు కేపీసీసీ అధ్యక్షుడిగా కొనసాగాలని హైకమాండ్ తీర్మానించిన విధంగా జరగాలని పట్టుబట్టినట్లు తెలిసింది. ఇన మాట ప్రకారం నడుచుకోవాలని, తనను ముఖ్యమంత్రి చేయాలని భీష్మించుకుని కూర్చొన్నారు. మరో వైపు డీకే శివకుమార్‌కు మద్దతుగా ఒక్కో ఎమ్మెల్యే ఢిల్లీకి తమ గొంతు వినిపిస్తున్నారు. తక్షణమే శాసనసభ పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఎమ్మెల్యేల అభిప్రాయం సేకరించాలని, రహస్య ఓటింగ్ కూడా నిర్వహించాలని కూడా డీకే శివకుమార్ వర్గం వాదిస్తోంది.

## 'ఎస్ఐఆర్ కోసం ఇంకెంత మంది చావాలి'

## పోల్ అధికారిణి ఆత్మహత్యపై బెంగాల్ సీఎం



పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పని ఒత్తిడిని తట్టుకోలేక మరో అధికారిణి ఆత్మహత్యకు పాల్పడటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జి స్పందించారు. 'ఇంకెంత మంది ఎన్నికల అధికారులు చనిపోవాలి..' అని కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నదియా జిల్లా శాస్తితలాలోని కృష్ణనగర్‌లో ఎస్ఐఆర్ పని ఒత్తిడిని తట్టుకోలేక రింకు తరఫ్‌దార్ అనే మహిళా అధికారిణి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ మేరకు రెండు పేజీల సూసైడ్ నోట్ కూడా రాశారు. గత బుధవారం కూడా ఇదే కారణంతో మరో మహిళా అధికారిణి కూడా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం మమతాబెనర్జి స్పందించారు. ఒక పద్ధతి అనేది లేకుండా రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టడం అధికారులపై పనిభారం పెంచుతోందని మమతాబెనర్జి మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం తన ప్రయత్నాన్ని మానుకోకపోతే మరింత మంది అధికారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. కేంద్రం వెంటనే తన నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.




## బుల్లితెర నుంచి యూట్యూబ్‌కి.. మళ్లీ ప్రేక్షకుల ముందుకి అమృతం సీరియల్

తెలుగు టీవీ చరిత్రలో ఐకానిక్‌గా నిలిచిన కామెడీ సిట్‌కామ్ 'అమృతం' ప్రసారమై ఇటీవలే 24 ఏండ్లు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సీరియల్‌ను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు నిర్వహాకులు. యూట్యూబ్ వేదికగా అమృతం అనే ఛానల్ పేరుతో ఈ సిట్‌కామ్‌ని రీమాస్టర్డ్ వెర్షన్‌లో అందుబాటులోకి తీసుకువస్తున్నారు. నవంబర్ 24 నుంచి ప్రతిరోజు రెండు ఎపిసోడ్‌లను యూట్యూబ్ వేదికగా వదలనున్నట్లు టీమ్ పంచుకుంది. ఇక ఈ సీరియల్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2001 నవంబర్ 18న జెమిని టీవీలో ప్రారంభమైన ఈ సిట్‌కామ్ 2007 నవంబర్ 18 వరకు విజయవంతంగా ప్రసారమైంది. ఆరు సంవత్సరాలలో దాదాపు 313 ఎపిసోడ్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. ప్రముఖ నిర్మాత, రచయిత గుణ్ణం గంగరాజు ఈ హాస్య ధారావాహికను సృష్టించి, నిర్మించగా.. అమృతం పాత్రలో శివాజీ రాజా, నరేష్, హర్షవర్ధన్ కాలానికి అనుగుణంగా నటించారు.




## ఓ అభిమాని నా గురించి ఓ పుస్తకం రాశాడు

రామ్‌పోతినేని, మహేష్ బాబు కాంబోలో రాబోతున్న లేటెస్ట్ మూవీ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ఇందులో స్టార్ హీరో ఉపేంద్ర ప్రధాన పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక ఆయన ఫ్యాన్‌గా ఈ సినిమయాలో రామ్ పోతినేని కనిపించబోతున్నట్లు టాక్. హీరోయిన్‌గా భాగ్యశ్రీబోర్సే నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ అన్ని ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. ఈ సినిమా నవంబర్ 27న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, ప్రమోషన్స్ జోరు పెంచిన ఉపేంద్ర తన అభిమానుల గురించి చెప్పారు. మీ జీవితంలో ఎదురైన పిచ్చి అభిమాని ఎవరైనా ఉన్నారా? అని యాంకర్ అడగ్గా.. దానికి ఉపేంద్ర సమాధానమిస్తూ.. 'నా జీవితంలో చాలామంది అభిమానులు ఉన్నారు. అందులో ఒకతను మురళి. నా సినిమాలన్నింటినీ పిచ్చిగా చూశాడు. తన పెళ్లికి కూడా రమ్మని పిలిస్తే.. పాతిక సంవత్సరాల క్రితం వెళ్లాను. నేను అది మాత్రమే ఆయన కోసం చేశాను. కానీ ఆయన నాకోసం ఇప్పటికీ ఏదో ఒకటి చేస్తూనే ఉంటాడు. నా పుట్టినరోజు వస్తే చాలు బ్యానర్లు కట్టి హడావిడి సృష్టిస్తాడు. అంతేకాకుండా వంద కిలోల పువ్వులు తీసుకొచ్చి పూలాభిషేకం చేస్తాడు. నేను ఏమైనా అంటే మీరు ఏమి మాట్లాడకండి.. సైలెంట్ కూర్చొండి ఇది మాకు పండగ అని అంటాడు. అలాగే ఒక అబ్బాయి నా గురించి పుస్తకం రాశాడు. నా ఏ సినిమా చూసి ఒక అబ్బాయి కంప్లీట్ డిప్రెషన్ నుంచి బయటకు వచ్చాడని చెప్పాడు. అంతేకాకుండా పదేళ్లపాటు ఎవ్వరితో మాట్లాడలేదట. ఇలాంటి వారు మంది ఉన్నారు. వారి ప్రేమను నేను ఏమ్ ఇచ్చి రుణం తీర్చుకోను" అని అన్నారు.

# చాంపియన్ నుంచి బిగ్ అప్డేట్

యంగ్ హీరో రోషన్, డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం కాంబినేషన్‌లో వస్తున్న మూవీ 'చాంపియన్'. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతోన్న ఈ చిత్రం నుంచి తాజాగా అప్డేట్ ఇచ్చారు మేకర్స్.ఇందులో హీరోయిన్‌గా అనస్వర రాజన్ 'చంద్రకళ' పాత్రలో నటిస్తున్నట్లు టీమ్ ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక తాజాగా అనస్వరకు సంబంధించిన మరో పోస్టర్ రిలీజ్ చేస్తూ.. ఆమె పాత్రకు సంబంధించిన స్పెషల్ గ్లింప్స్‌ను ఈనెల 22వ తేదీన రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్‌లో హీరోయిన్ పల్లెటూరి అమ్మాయిల లంగావోణిలో కనిపిస్తుండగా.. చాంపియన్ చిత్రంలో ఆమె పాత్ర ఎలా ఉండబోతుందో అనే క్యూరియాసిటీ నెటిజనులలో నెలకొంది. కాగా.. జీ స్టూడియోస్, స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా.. సినిమాపై భారీ హైప్ క్రియేట్ అయింది. ఇక చాంపియన్ చిత్రం క్రిస్మస్ స్పెషల్‌గా డిసెంబర్ 25న థియేటర్స్‌లో విడుదల కానుంది.





# ఆ సినిమాతో నన్ను ఓ నటిగా చూశారు.. రాశీఖన్నా కామెంట్స్ వైరల్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని ముద్దుగుమ్మ రాశీఖన్నా (%=ఘుంప్త్రఅఅ ఖష్ట్రుఘఅఖు%). తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఓ వైపు స్టార్ యాక్టర్లు, మరోవైపు యంగ్ హీరోలతో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ వన్ ఆఫ్ ది మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్‌లో కీలక పాత్రలో నటిస్తోంది. ఇటీవలే తెలుసు కదా సినిమాలో మెరిసిన ఈ బ్యూటీ తన యాక్టింగ్‌తో అదరగొట్టేసింది. తాజాగా ఈ చిన్నది ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది. కొన్ని సినిమాలు ప్రేక్షకులు తనను చూసే, గుర్తించే విధానం మార్చేశాయని చెప్పింది. మద్రాస్ కేఫ్ జనాలు నన్ను ఓ యాక్టర్‌గా గుర్తించేలా చేసింది. కానీ ఈ మూవీ తర్వాత నేను అన్నీ కమర్షియల్ సినిమాలు చేశా. అయితే తొలిప్రేమ సినిమా నాకు పాజిటివ్ టర్న్(అనుకూలమైన మలుపు) అందించి.. జనాలు నాలోని టాలెంట్‌ను మరోసారి గుర్తించేలా చేసింది. తొలిప్రేమ చాలా మార్చేసింది. ఈ సినిమాతో జనాలు కేవలం నన్ను కమర్షియల్ ముఖంగా మాత్రమే చూడకుండా ఓ నటిగా చూడటం మొదలుపెట్టారంటూ చెప్పుకొచ్చింది. తొలిప్రేమ తనలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచేసిందని.. తెలుగులో క్యారెక్టర్ ఓరియెంటెడ్ రోల్స్‌లో నటించేలా ఉత్సాహాన్ని నింపిందని చెప్పింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## టాలీవుడ్ హీరో మంచు మనోజ్ కొత్త ప్రయాణం 'మోహన రాగ మ్యూజిక్' లాంచ్

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ఆరంభించారు. ఈసారి సినీ సెట్‌లో కాదు%ఔ% సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టారు. ఆయన కొత్త మ్యూజిక్ లేబుల్ 'మోహన రాగ మ్యూజిక్' శనివారం అధికారికంగా లాంచ్ అయింది. చాలా ఏళ్లుగా తన మనసులో దాగి ఉన్న ఈ కల నేడు నెరవేరిందని మనోజ్ భావోద్వేగంగా వెల్లడించారు. ట్విటర్‌లో 'మోహన రాగ మ్యూజిక్' పేరుతో ఓ సరికొత్త సంగీత సంస్థను ప్రారంభించబోతున్నట్టు చెప్పుకొచ్చారు మంచు మనోజ్. మ్యూజిక్ అంటే తనకు ఎంతో ఇష్టమని%ఔ% ఈ సంస్థ ద్వారా న్యూ యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించనున్నట్లు చెప్పుకొచ్చాడు. 'లోకల్ హార్ట్స్, గ్లోబల్ బీట్' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. సంగీతం ఎల్లప్పుడూ నా ఎస్కేప్. నా ఎక్స్‌ప్రెషన్, నా నిజం. ఈ రోజు ఆ జర్నీ డెవలప్ అవుతోంది. నా కొత్త ప్రపంచ మ్యూజిక్ వెంచర్ ఇంట్రడ్యూస్ చేస్తున్నాను. మోహన రాగ మ్యూజిక్%ఔ% యంగ్ టాలెంట్, కరేజ్, నిర్భయమైన సృజనాత్మక కోసం నిర్మించాం అని మంచు మనోజ్ స్పష్టం చేశాడు. నటుడిగా ఎన్నో సినిమాల్లో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ సంపాదించిన మనోజ్, సంగీతంపై కూడా మంచి పట్టు ఉన్న సంగతి చాలా మందికి తెలియదు. పోటుగాడు సినిమాలో "ప్యార్ మే పడిపోయా" పాటను స్వయంగా పాడారు. కరోనా సమయంలో విడుదల చేసిన "అంతా బాగుంటాంద్రా" పాటకు విపరీతమైన స్పందన వచ్చింది అంతేకాదు పిస్తా పిస్తా, ఎన్నో ఎన్నో, ప్రాణం పోయే బాధ వంటి పాటలకు లిరిక్స్ కూడా రాశారు. అతని స్వరంలో ఉండే సహజమైన ఎమోషన్, సంగీతాన్ని వ్యక్తీకరించే తీరు ప్రత్యేకమని ఆయన అభిమానులు అప్పుడప్పుడూ చెబుతుంటారు. మనోజ్ తండ్రి డాక్టర్ మంచు మోహన్ బాబు, అన్న మంచు విష్ణు, అక్క లక్ష్మీ మంచు సినిమాలకు సంగీతం, యాక్షన్ విభాగాల్లో కూడా పనిచేసిన విషయాన్ని మనోజ్ గుర్తుచేశారు. హాలీవుడ్ చిత్రం కోసం సంగీత దర్శకుడు అచ్చు రాజమణితో కలిసి పనిచేయడం ఆయనకు మరో పెద్ద మైలురాయి.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com